ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

ఆదివారం | 17-03- 2024 సంపుటి: 14 , సంచిక: 345, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## బీఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

# రాజీనామా

- కేసీఆర్‌తో భేటీ.. రేపు పార్టీలో చేరే చాన్స్
- బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తుపై బీజేపీ కుట్ర చేసింది: ఆర్ఎస్పీ
- పొత్తు రద్దు చేసుకోవాలని హైకమాండ్ నన్ను ఆదేశించింది
- మాట తప్పలేకనే పార్టీకి రిజైన్ చేస్తున్నట్టు ప్రకటన



హైదరాబాద్, మార్చి 16(ప్రజాకలం ప్రతినిధి): బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. బీఆర్ఎస్‌తో పొత్తు తెగదెంపులు చేసుకోవాలని మా పార్టీ అధిష్టానంపై బీజేపీ ఒత్తిడి తెచ్చింది. దీంతో బీఆర్ఎస్‌తో పొత్తు రద్దు చేసుకోవాలని మా పార్టీ హైకమాండ్ నన్ను ఆదేశించింది. పొత్తు విషయంలో కేసీఆర్‌కు ఇచ్చిన మాట తప్పడం నాకు ఇష్టం లేదు. అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నాను. భవిష్యత్తులో బీఆర్ఎస్‌తో, కేసీఆర్‌తో కలిసి పని చేస్తాను' అని ఆయన ప్రకటించారు. రాజీనామా విషయాన్ని శనివారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు వెల్లడించారు. రాజీనామా తప్ప తనకు వేరే దారి కనిపించడం లేదన్నారు. చాలా బాధతో ఈ నిర్ణయం తీసుకున్నానని.. అందరూ అర్థం చేసుకోవాలని, క్షమించాలని కోరారు. తన వల్ల పార్టీకి, పార్టీ వల్ల తనకు నష్టం జరగడం తనకిష్టం లేదన్నారు. నమ్ముకున్న సిద్ధాంతాలను, క్యారక్టర్‌ను చంపుకుని పనిచేయలేనన్నారు. ''పొత్తు ఒప్పందంలో భాగంగా ఒడిదుడుకులు ఎదురైనా ముందుకు సాగాల్సిందే. కష్టసుఖా లు పంచుకోవాల్సిందే.ఇదే నేను నమ్మిన ధర్మం. నిన్న బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తు వార్త బయటకు వచ్చినప్పటి నుంచి ఈ పొత్తును భగ్నం చేయాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది.

తరువాయి 2వ పేజీలో...







# మోగిన ఎన్నికల నగారా

- ఏడు దశల్లో లోక్ సభ ఎన్నికలు ..
- షెడ్యూల్‌ను విడుదల చేసిన ఎలక్షన్ కమిషన్
- రాష్ట్రంలో పోలింగ్-మే 13
- ఏపీ సహా 4 రాష్ట్రాల్లో లోక్ సభతోపాటే అసెంబ్లీ ఎన్నికలు
- షెడ్యూల్ ప్రకటనతో ఎన్నికల కోడ్ అమల్లోకి
- వృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచే ఓటెయ్యొచ్చు
- ఫేక్ న్యూస్ వ్యాప్తి, కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



## తెలంగాణ

| నామినేషన్ల ప్రారంభం | నామినేషన్లకు చివరి తేదీ |
|---|---|
| ఏప్రిల్ 18 | ఏప్రిల్ 25 |
| పోలింగ్ తేదీ | ఎన్నికల ఫలితాలు |
| మే 13 | జూన్ 04 |

న్యూఢిల్లీ: లోక్ సభ ఎన్నికలకు నగారా మోగింది. దేశవ్యాప్తంగా 543 లోక్ సభ నియోజకవర్గాలకు ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకూ 7 విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఓట్లను లెక్కించి, ఫలితాలను ప్రకటించనున్నారు. ఎలక్షన్ కమిషనర్లు సుఖ్ బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్?తో కలిసి శనివారం ఢిల్లీలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ ఈ మేరకు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. నాలుగో విడతలో మే 13న తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు పోలింగ్ నిర్వహించనున్నట్టు సీఈసీ తెలిపారు. ఏపీ, ఒడిసా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో లోక్ సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు.

తరువాయి 2వ పేజీలో...



## బీఆర్ఎస్ కు ఆరూరి రమేష్ రాజీనామా

హైదరాబాద్, మార్చి 16(ప్రజాకలం ప్రతినిధి): బీఆర్ఎస్ కు బిగ్ షాకిచ్చారు వర్ధనపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్. పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి, ప్రాథమిక సభ్య త్వానికి రాజీ నామా చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ చీఫ్ కేసీఆర్ కు పంపించారు. పార్టీలో అవకాశాలు కల్పించిన పార్టీ చీఫ్ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు లకు ఆరూరి లేఖలో ధన్యవాదాలు తెలిపారు. తన రాజీనామాను ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఇన్నాల్లూ తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. కాగా మూడు రోజుల క్రితం ఆయన బీజేపీ లో చేరేందుకు ప్రయత్నించగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్డుకుని మాజీ సీఎం కేసీఆర్ వద్దకు తీసుకెల్లి మాట్లాడించారు. దీంతో ఆయన మీడియాతో బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని చెప్పుకొచ్చారు. కాగా అరూరి రమేష్ త్వరలో బీజేపీలో చేరను న్నారని తెలుస్తోంది. ఆయనకు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నుంచి వరంగల్ ఎంపీగా అవకాశం ఇవ్వనున్నట్లుగా సమాచారం.

## దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా హనుమంతరావు



హైదరాబాద్, మార్చి 16 (ప్రజాకలం ప్రతినిధి): దేవాదాయ శాఖ డైరెక్టంగా ఎం హనుమంత రావు శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనిల్ కుమార్ తన పదవికి రాజీనామ చేయడంతో ఆ స్థానంలో డైరెక్టర్ గా ఎం హనుమంత రావు ను ప్రభుత్వం ఆ పదవీలో నియమించింది. ఈ మేరకు G.O.Rt.No.493 ద్వారా ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసింది. ప్రస్తుతం ఆయన సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్, జి.ఎ.డి Ex. officio ప్రత్యేక కార్యదర్శి గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. అదనంగా దేవాదాయ శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# ప్రతీ గడపకు గ్యారెంటీ

## ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి సాధ్యం

బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే

- పార్లమెంట్ ఎన్నికల్లో వాటికి ప్రజలే సరైన బుద్ధి చెప్పాలి
- మీ ఆశీస్సులతోనే గెలిచి గృహ నిర్మాణ మంత్రిని అయ్యాను
- మొన్ననే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించుకున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కూసుమంచి, జీళ్ళ చెర్వు లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం..



పాలేరు మార్చి 16(ప్రజాకలం న్యూస్) కూసుమంచి ప్రతీ గడపకు ఆరు గ్యారెంటీ పథకాలు చేరుతాయని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజక వర్గంలోని కూసుమంచి, జీళ్లచెర్వు గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి మాట్లాడుతూ....

7లో



## హక్కుల కోసం తెలుగువారంతా

# ఏకమవుదాం

ప్రశ్నించే గొంతుకలు కావాలి -రేవంత్‌రెడ్డి

మరోసారి ప్రజలను మోసం చేసేందుకు జగన్ 'సిద్ధం': షర్మిల

విశాఖపట్నం మార్చి 16(ప్రజాకలం ప్రతినిధి): దిల్లీ నుంచి సుల్తాన్‌లు వచ్చినా.. 'విశాఖ ఉక్కు'ను ఒక్క ఇంచ్ కూడా కదిలించలేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## ముగిసిన బండి సంజయ్

# ప్రజాహిత యాత్ర

-ఎంపీ నియోజకవర్గ పరిధిలోని 44 మండలాలు, 211 గ్రామాల్లో 753 కి.మీల మేరకు కొనసాగిన యాత్ర

-ఆఖరిరోజు బెజ్జంకి, తిమ్మాపూర్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-ఎన్నికల షెడ్యూల్ వెలువడే సమాయానికి ప్రజాహిత యాత్రను ముగించిన సంజయ్

-గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాల వారీగా కేంద్రం వెచ్చించిన నిధులను వివరించిన సంజయ్

-బీఆర్ఎస్ అవినీతి, అక్రమాలతోపాటు కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలు వైఫల్యాలపై విరుచుకుపడ్డ బండి సంజయ్



కరీంనగర్ మార్చి 16(ప్రజాకలం ప్రతినిధి): బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజాహిత యాత్ర ముగిసింది. ప్రజాహిత యాత్ర చివరి రోజైన శనివారం నాడు తిమ్మాపూర్, బెజ్జంకి మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. బెజ్జంకి మండలంలో 5, తిమ్మాపూర్ మండలంలో 3 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బెజ్జంకి మండలంలోని గుండారం, బేగంపేట, లక్ష్మీపూర్ గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ల కంపౌండ్ వాల్ నిర్మాణానికి, బెజ్జంకిలో యాదవ కమ్యూనిటీ హాలు, దాచారంలో కామన్ వర్క్ షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## తెలంగాణ కలలను బీఆర్ఎస్, కాంగ్రెస్

# చిదిమేశాయి

## కాంగ్రెస్‌ది 2జీ, బీఆర్ఎస్‌ది ప్రాజెక్టుల స్కాం

కేంద్రంలో మేం మళ్లీ వస్తే ఇక్కడ కాంగ్రెస్‌ను ఇష్టారాజ్యంగా వ్యవహరించనివ్వం : నాగర్‌కర్నూల్ సభలో ప్రధాని మోదీ

నాగర్‌కర్నూల్/మహబూబ్‌నగర్/ మార్చి 16(ప్రజాకలం ప్రతినిధి): ప్రధాని నరేంద్రమోదీ మరోసారి కాంగ్రెస్, బీఆర్ఎసపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఆ రెండూ కుటుంబ పార్టీలు అని, కుటుంబ పాలనలో అవినీతి భాగస్వామ్యం బలంగా ఉంటుందని అన్నారు. 70 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం సృష్టించాయని ఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 2జీ కుంభకోణం చేస్తే.. ఇక్కడ బీఆర్ఎస్ సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతికి పాల్పడిందన్నారు. రెండు పార్టీలు అక్రమ దందాలకు, భూ మాఫియాకు మద్దతిస్తున్నాయని ధ్వజమెత్తారు. వీరి అక్రమాలు రాష్ట్ర సరిహద్దులు కూడా దాటుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ఇతర రాష్ట్రాలకు వెళ్లి అత్యంత అవినీతిమయమైన పార్టీలతో కలిసిందని, ఆ నిజాలు ఇప్పుడు బయటికొస్తున్నాయని చెప్పారు.

తరువాయి 7వ పేజీలో...



## బీఎస్పీకి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్

# రాజీనామా

మొదటి పేజీ తరువాయి...

కవిత అరెస్టు కూడా ఇందులో భాగమే. బీజేపీ కుట్రలకు భయపడి నేను నమ్ముకున్న విలువలను వదులుకోలేను. నా ఈ ప్రస్థానాన్ని ఆపలేను. పార్టీలో నాకు చాన్స్? ఇచ్చిన మాయావతికి, ఎంపీ రామ్‌జీ గౌతమ్?కు కృతజ్ఞతలు. మాయావతి చిరకాలం నా హీరోగా ఉండిపోతారు. చివరి వరకు బహుజన వాదాన్ని నా గుండెలో పదిలంగా దాచుకుంటా. కాన్షీరాం బాటలోనే నడుస్తా'అని 'ఎక్స్'లో ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

**ఎవరికీ తలవంచను..**

బీఎస్పీకి రాజీనామా చేయడానికి ముందే కేసీఆర్‌కు ఆర్ఎస్పీ సమాచారం ఇచ్చారు. నందినగర్‌లోని కేసీఆర్ ఇంటికి వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. కేసీఆర్, బీఆర్ఎస్ నేతలతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం అక్కడే ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు. "ఎన్డీఏ, ఇండియా కూటములతో కలవకుండా తటస్థంగా ఉన్న వారితో పొత్తు పెట్టుకోవచ్చునన్న బీఎస్పీ మార్గదర్శకాల ప్రకారమే కేసీఆర్‌తో పొత్తులపై చర్చలు జరిపాం. అధిష్టానానికి సమాచారం ఇచ్చి, వారి అనుమతితోనే బీఆర్ఎస్‌తో పొత్తును ఫైనల్ చేసుకున్నాం.
పొత్తులో భాగంగా నాగర్‌కర్నూల్, హైదరాబాద్ సీట్లను వారు మాకు కేటాయించారు. పార్టీ అధిష్టానం అనుమతితో ఇదే విషయాన్ని ప్రజలకు వెల్లడించాం. కానీ ఈ పొత్తు నచ్చని మోదీ, అమిత్‌షా ద్వయం బీఎస్పీ హైకమాండ్‌పై ఒత్తిడి తీసుకొచ్చింది. పొత్తు రద్దు చేసుకుంటున్నట్టు ప్రెస్ మీట్ పెట్టి ప్రకటించాలని హైకమాండ్ నన్ను ఆదేశించింది. ఒక్కసారి మాట ఇస్తే తప్పేది ఉండదు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కలిసి నడవాలన్నదే పొత్తు ధర్మం. అలాంటి పొత్తే బీఆర్ఎస్‌కు, మాకు కుదిరింది. దేశం కోసం ప్రాణత్యాగానికి సిద్ధమై పోలీసుగా పని చేశాను. రాజకీయాల్లోకి వచ్చాక అదే విధంగా పనిచేసి, పార్టీని గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లాను. ఇప్పుడు బీజేపీ కుటిల రాజకీయాలకు తలొగ్గి పొత్తును రద్దు చేస్తే, బహుజనులకు నేను అన్యాయం చేసిన వాడినవుతాను. అందుకే బీఎస్పీకి రాజీనామా చేశాను. తెలంగాణలో బహుజనుల ప్రయోజనాల కోసం, దేశంలో రాజ్యాంగాన్ని బతికించడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాను' అని ఆర్ఎస్పీ తెలిపారు. "400 ఎంపీ సీట్లు ఇస్తే 'రాజ్యాంగాన్ని మార్చేస్తాం.. రద్దు చేస్తాం' అని బీజేపీ చెబుతోంది. రాజ్యాంగం పోతే దేశంలో బహుజనులకు అన్యాయం జరుగుతుంది. అలా జరగనివ్వం. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గను. ప్రాణం పోయినా రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం' అని అన్నారు.

**బీఆర్ఎస్ నుంచే ఆర్ఎస్పీ పోటీ..**

కార్యకర్తలు, అభిమానులతో చర్చించి తన రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం తీసుకుంటానని ఆర్ఎస్పీ తెలిపారు. అయితే భవిష్యత్తులో కేసీఆర్, బీఆర్ఎస్‌తో కలిసి పని చేస్తానని కూడా చెప్పారు. దీంతో బీఆర్ఎస్‌లో ప్రవీణ్ చేరిక ఖాయమైందని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. నీలం జెండాను వదిలేసిన ఆర్ఎస్పీ.. సోమవారం తెలంగాణ భవన్‌లో గులాబీ కండువా కప్పుకుంటారని వారు అంటున్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ గుర్తుపైనే ఆర్ఎస్పీ పోటీ చేస్తారని పేర్కొంటున్నారు. ఆయనతో పాటు బీఎస్పీలో ఇన్నాళ్లు కీలకంగా వ్యవహరించిన మరికొందరు నేతలు కూడా బీఆర్ఎస్ లో చేరనున్నట్టు తెలిసింది.

# మోగిన ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి...

2018 నుంచీ రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్మూకాశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికలను భద్రతా కారణాల రీత్యా లోక్ సభ ఎన్నికల తర్వాత నిర్వహిస్తామన్నారు. వివిధ రాష్ట్రాల్లోని 26 అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికలకు కూడా షెడ్యూల్ రిలీజ్ చేశామన్నారు. ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

**ప్రచారానికి పిల్లలను వాడుకోవద్దు**

ఎన్నికల్లో నాలుగు 'ఎం'లు (మజిల్ పవర్, మనీ పవర్, మిస్ ఇన్ఫర్మేషన్, మోడల్ కోడ్ ఉల్లంఘనలు) ప్రధాన సవాళ్లు కానున్నాయని, వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని సీఈసీ వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో సరైన నడవడికతో ఉండాలని, వ్యక్తిగత దాడులకు పాల్పడరాదని పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఎన్నికల ప్రచారంలో పిల్లలను వినియోగించరాదని, ఈ విషయంలో ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రకటనలను వార్తల మాదిరిగా మభ్యపెడుతూ ప్రసారం లేదా ప్రచురణ చేయడాన్ని కూడా అనుమతించబోమని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రకటనలను పబ్లిష్ చేసేటప్పుడు మీడియా క్లారిఫికేషన్ ఇవ్వాలన్నారు. రాజకీయ ప్రకటనలను వార్తల రూపంలో ప్రసారం చేసి మభ్యపెట్టొద్దని సూచించారు. దీనికి సంబంధించి అభ్యర్థులకు వ్యక్తిగతంగా మెసేజ్ లు కూడా పంపుతామన్నారు. కోడ్ ఉల్లంఘనలపై నిఘా పెట్టేందుకు 2,100 మంది అడ్వైజర్లను ఎన్నికల కమిషన్ నియమించిందని తెలిపారు.

**గోయెల్ నిర్ణయాన్ని గౌరవించాలి**

ఇటీవల ఎన్నికల కమిషనర్ పదవికి అరుణ్ గోయెల్ రాజీనామా చేయడంపై అడిగిన ప్రశ్నకు సీఈసీ రాజీవ్ కుమార్ స్పందించారు. "ఎన్నికల సంఘంలో అరుణ్ విశిష్టమైన సభ్యుడిగా ఉండేవారు. ఆయనతో పని చేయడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. కానీ ప్రతి సంస్థలోనూ ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత అభిప్రాయాలకు స్వేచ్ఛను ఇవ్వాలి. ఆయన వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశారు. దానిని మనం గౌరవించాల్సిందే' అని ఆయన తెలిపారు.

**మొత్తం ఓటర్లు 97.8 కోట్లు**

దేశవ్యాప్తంగా మొత్తం 97.8 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నారని సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. వీరిలో 49.72 కోట్ల మంది పురుషులు, 47.1 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు. అలాగే 48 వేల మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నారన్నారు. ఫస్ట్ టైం ఓటర్లు 1.82 కోట్ల మంది ఉన్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా 10.5 లక్షల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. 55 లక్షల ఈవీఎంలు సిద్ధం చేశామని, 1.5 కోట్ల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటారని తెలిపారు. ఎన్నికల సంఘానికి 17 లోక్ సభ ఎన్నికలు ,16 రాష్ట్రపతి ఎన్నికలు, 400 అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన చరిత్ర ఉందన్నారు. గత 11 స్టేట్ ఎలక్షన్లు దాదాపుగా ప్రశాంతంగా, హింసారహితంగా, రీపోలింగ్స్ లేకుండా ముగిశాయన్నారు. వచ్చే ఎన్నికలను మరింత పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. అన్ని రాష్ట్రాల్లో పరిస్థితిని సమీక్షించామని, ఎన్నికలు పూర్తి స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాగా, 2019 లోక్ సభ ఎన్నికల్లో 91.2 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. 61.5 కోట్ల మంది (67.4%) ఓటేశారు. బీజేపీ 303 సీట్లను గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించగా, ఆ తర్వాత కాంగ్రెస్ 52 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది.

**నియోజకవర్గాల సంఖ్య 544 ఎందుకంటే..**

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌లో మొత్తం నియోజకవర్గాల సంఖ్యను 543కు బదులుగా 544గా చూపడంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఈసీ సమాధానం ఇచ్చారు. ఔటర్ మణిపూర్ నియోజకవర్గంలో పోలింగ్ రెండు విడతలుగా జరగనున్నందున, దానిని రెండు నియోజకవర్గాలుగా కౌంట్ చేసినట్లు ఆయన వివరణ ఇచ్చారు.

**వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి నుంచే..**

85 ఏండ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని సీఈసీ వెల్లడించారు. దేశవ్యాప్తంగా 88.4 లక్షల మంది దివ్యాంగులు ఓటర్ లిస్టులో నమోదయ్యారని తెలిపారు. 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని చెప్పారు. అలాగే పోలింగ్ బూత్ ల వద్ద దివ్యాంగుల కోసం వీల్ చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేస్తామని, పోలింగ్ స్టేషన్ లకు ట్రాన్స్ పోర్ట్ ఫెసిలిటీ కూడా కల్పిస్తామన్నారు. అలాగే దేశవ్యాప్తంగా 85 ఏండ్లు పైబడిన ఓటర్లు 82 లక్షల మంది ఉన్నారన్నారు.

**ఫేక్‌న్యూస్ వ్యాప్తిచేస్తే కఠిన చర్యలు**

పార్టీలు, అభ్యర్థులు సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ను వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఈసీ హెచ్చరించారు. పోస్టులు పెట్టే ముందు సమాచారాన్ని వెరిఫై చేసుకోవాల్సిన బాధ్యత ఆయా పార్టీలు, అభ్యర్థులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసేవారిపై ఐటీ యాక్ట్ లోని సెక్షన్ 79(3)బీ ప్రకారం ప్రతి స్టేట్ లోనూ నోడల్ ఆఫీసర్లు చర్యలు తీసుకుంటారని తెలిపారు. చట్ట వ్యతిరేకమైన కంటెంట్ ను ఎప్పటికప్పుడు తొలగిస్తారన్నారు. అలాగే విద్వేషపూరితమైన ప్రసంగాలు చేస్తూ ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కూడా ఉపేక్షించబోమని హెచ్చరించారు. "ఏదైనా ఒక అంశం ఆధారంగానే ప్రచారం చేసుకోవాలి. కానీ విద్వేషపూరిత ప్రసంగాలు, కులం లేదా మతపరమైన కామెంట్లు, వ్యక్తిగత జీవితాల గురించి విమర్శలు చేయరాదు' అని సీఈసీ స్పష్టం చేశారు.

**ఈవీఎంలు 100 సేఫ్?**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్(ఈవీఎం)లు నూటికి నూరు శాతం సురక్షితమని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. "ఈవీఎంల పనితీరుపై కోర్టులకు అనేక ఫిర్యాదులు అందాయి. కోర్టులు దాదాపుగా 40 సార్లు ఈ అంశంపై విచారణ జరిపాయి. ప్రతిసారీ అన్ని అభియోగాలను తోసిపుచ్చాయి' అని ఆయన తెలిపారు. ఈవీఎంలను ఎవరూ ట్యాంపర్ చేయలేరని, అవి ఫూల్ ప్రూఫ్ గా ఉన్నాయని కోర్టులు పదేపదే తేల్చిచెప్పాయన్నారు. నేటి రోజుల్లో సాధారణ వ్యక్తులే ఎక్స్ పర్ట్ లుగా మాట్లాడుతున్నారని, ఈవీఎంలను మార్చి, ఎన్నికల ఫలితాలను తారుమారు చేయొచ్చని ఆరోపిస్తున్నారని ఆయన తప్పుపట్టారు. ఈవీఎంలను హ్యాక్ చేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు.

# హక్కుల కోసం తెలుగువారంతా ఏకమవుదాం

మొదటి పేజీ తరువాయి...

విశాఖలో కాంగ్రెస్ నిర్వహించిన 'న్యాయసాధన సభ'లో ఆయన పాల్గొని ప్రసంగించారు. "విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం షర్మిల నడుం బిగించారు. ఉక్కు సంకల్పంతో సభ పెట్టారు. వైఎస్ఆర్ సంకల్పాన్ని నిలబెట్టే వారే ఆయన వారసులవుతారు. ఏపీ ఆత్మగౌరవాన్ని దిల్లీలో తాకట్టు పెట్టారు. ప్రశ్నించే నాయకుడు లేకే ప్రధాని మోదీ ఏపీని పట్టించుకోవడం లేదు. దిల్లీని డిమాండ్ చేసి.. కావాల్సింది సాధించుకునే నాయకత్వం ఇప్పుడు లేదు. అందుకే పదేళ్లయినా ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేదు.. పోలవరం పూర్తి కాలేదు.

**ప్రశ్నించే గొంతుకలు కావాలి..**

భాజపా అంటే.. బాబు, జగన్, పవన్. ఇదే మోదీ బలగం. ఎవరు గెలిచినా ఆయనకు మద్దతిచ్చే వారే. ఈ ప్రాంత సమస్యలపై నిటారుగా కొట్లాడే నాయకులు కావాలి. ఏపీ ప్రజలకు కావాల్సింది పాలకులు కాదు.. ప్రశ్నించే గొంతుకలు. తెలుగువారి హక్కులు కాపాడుకొనేందుకు అంతా ఏకమవుదాం. ఏపీ ప్రజలు కష్టాల్లో ఉన్నారని షర్మిల ఇక్కడకు వచ్చారు. ఎవరో వచ్చి విశాఖ ఉక్కును అమ్ముతామంటే ఊరుకోబోమని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏపీలో పోరాటం ఎంత కష్టమో ఆమెకు తెలుసు. అయినా.. ఏపీ ప్రజల తరఫున నిలబడే నాయకురాలు షర్మిల. 25 మంది ఎమ్మెల్యేలు, 5 ఎంపీ స్థానాల్లో గెలిపించండి.. చట్ట సభల్లో మీ కోసం పోరాటం చేస్తారు. ఇక్కడ కాంగ్రెస్ లేదని కొందరు అనుకుంటున్నారు.. కానీ, ఈ సభను చూశాక షర్మిలమ్మ ముఖ్యమంత్రి కావడం ఖాయమనిపిస్తోంది. షర్మిల నాయకత్వాన్ని బలపరచండి.. అండగా నేనుంటా. ఆంధ్రప్రదేశ్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**మరోసారి ప్రజలను మోసం చేసేందుకు జగన్ 'సిద్ధం': షర్మిల**

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కోసం సీఎం జగన్ ఎందుకు ఉద్యమం చేయలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. తమ ప్రాణాలు అడ్డువేసి అయినా సరే స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకొంటామని ప్రకటించారు. 'విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు' పేరుతో శనివారం సాయంత్రం స్టీల్ ప్లాంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడారు. "ఇప్పటికే గంగవరం పోర్టును అదానీకి అప్పగించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కుట్రలు పన్నుతున్నారు. క్రమంగా పరిశ్రమను నష్టాల్లోకి తీసుకెళ్లారు. ఇక్కడ పనిచేసే 30 వేల మంది కార్మికులు ఏం కావాలి? పరిశ్రమను ప్రైవేటు పరం చేయొద్దని అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకొంటే సరిపోతుందా? ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని గురించి కేంద్రాన్ని పాలపక్షం, ప్రతిపక్షం ఎవరూ అడగరు. ఒక్కరంటే ఒక్కరైనా కార్మికులకు మద్దతుగా నిలిచారా? 'సిద్ధం' సభలకు జగన్ రూ.600 కోట్లు ఖర్చు పెడుతున్నారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ఆయన 'సిద్ధం' అయ్యారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ల్యాండ్, మైనింగ్, లిక్కర్ మాఫియానే. సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఏమైంది? పూర్తిగా మద్య నిషేధం చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగనన్నారు. చివరికి ప్రభుత్వమే మద్యం విక్రయిస్తోంది. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా రాష్ట్రానికి ఏమైనా ఇచ్చిందా? ఒక ఊరి అభ్యర్థులను మరో ఊరికి మార్చడం ఎప్పుడూ చూడలేదు. అభ్యర్థులను బదిలీ చేయడం వైకాపాలోనే చూస్తున్నాం" అని షర్మిల విమర్శించారు.

## ముగిసిన బండి సంజయ్

# ప్రజాహిత యాత్ర

మొదటి పేజీ తరువాయి...

అట్లాగే తిమ్మాపూర్ మండంలోని రేణిగుంటలో యాదవ కమ్యూనిటీ హాలు ప్రహారిగోడ, మహాత్మానగర్, కొత్తపల్లి గ్రామాల్లో కమ్యూనిటీ హాలు, రాఘవాపూర్ లో బోర్ వెల్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు... ఎన్నికల షెడ్యూల్ వెలువడటానికి కొద్ది నిమిషాల ముందే ఆయా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతోపాటు ప్రజాహిత యాత్రను ముగించారు. బండి సంజయ్ కుమార్ ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో పలు శంకుస్థాపనలు చేశారు. పార్టీ నేతల కోసం బెజ్జంకి, తిమ్మాపూర్ కేంద్రాల్లో పాదయాత్ర చేశారు... ఇక ప్రజాహిత యాత్ర విషయానికొస్తే....తొలిదశలో సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 మండలాలు (2 మున్సిపాలిటీలు)లతోపాటు మొత్తం 81 గ్రామాల్లో 215 కి.మీల మేరకు ప్రజాహిత యాత్ర సాగింది. జగిత్యాల జిల్లాకు సంబంధించి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే మండలాల్లోనూ ప్రజాహిత యాత్రను పూర్తి చేశారు. ప్రతి గ్రామంలో, మండల కేంద్రాల్లో, మున్సిపాలిటీల్లో బండి సంజయ్ పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఆయా గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాకు చేసిన అభివృద్ధిని, వెచ్చించిన నిధులను పూర్తి వివరాలతో సహా ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లోనూ వీటికి సంబంధించి నిధుల వివరాలతో పోస్టర్లను అంటించారు. మలిదశ యాత్రలో భాగంగా హుస్నాబాద్, హుజూరాబాద్, చొప్పదండి, మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 29 మండలాల్లోని 131 గ్రామాల్లో బండి సంజయ్ యాత్ర కొనసాగింది. మొత్తం 538 కిలోమీటర్ల మేరకు యాత్ర చేశారు. సిద్దిపేట, హన్మకొండ జిల్లాలకు సంబంధించి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే మండలాల్లోనూ ప్రజాహిత యాత్రను పూర్తి చేశారు. తొలి, మలి విడత కలిపి మొత్తం 44 మండలాల్లోని 211 గ్రామాల్లో 753 కి.మీల మేరకు యాత్ర కొనసాగింది. మొత్తంగా ప్రజాహిత యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఏ గ్రామానికి వెళ్లినా స్థానికులు తరలివచ్చి స్వాగతం పలికారు. ప్రజాహిత యాత్ర ఆద్యంతం కాషాయ సైన్యంలో జోష్ నింపింది. బండి సంజయ్ అడుగులో అడుగు వేస్తూ పార్టీ శ్రేణులు వెంట కదిలాయి. యాత్రలో భాగంగా బండి సంజయ్ గ్రామగ్రామాన తిరుగుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాల వారీగా వెచ్చించిన నిధులను లెక్కలతో సహా ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. ప్రజల కష్టాలను స్వయంగా అడిగితెలుసుకున్నారు. వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలను వినతి పత్రం ద్వారా సంజయ్ కు తెలియజేశారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని..మరోసారి ఎంపిగా తనను గెలిపించాలని సంజయ్ అభ్యర్థించారు. పువ్వుకు ఓటేస్తే రాముడికి వేసినట్లే..500 ఏళ్ల నాటి కల నెరవేర్చిన మోదీని మళ్లీ ప్రధానిని చేద్దామని సంజయ్ పిలుపునిచ్చారు. ఇక రాజకీయ అంశాల విషయానికొస్తే ప్రజాహిత యాత్రలో భాగంగా సంజయ్.. కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. తొలివిడత యాత్రలో కాళేశ్వరం, క్రిష్ణా నీటి వాటాల విషయంలో రెండు పార్టీలు డ్రామాలాడుతున్నాయని అడుగడుగునా ఎండగట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసిన కేసీఆర్ సహా బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయలేదని, వారి ఆస్తులను ఎందుకు జప్తు చేయలేదో అడుగడుగునా నిలదీశారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ వైఫల్యాలను సైతం పదేపదే ఎండగట్టారు. మలి విడత యాత్రలో 6 గ్యారంటీల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ఎండగట్టారు. వంద రోజుల గడువు ముగిసినందున 6 గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ పిలుపునిచ్చారు.

## ప్రతి నిమిషం ఆరు గ్యారంటీల

# అమలుకు కృషి చేసాం

## -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కాంగ్రెస్ ప్రజాపాలనకు నేటికీ (ఆదివారం) కి వంద రోజులు పూర్తవుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో పదేళ్లలో 100 సంవత్సరాలకు సరిపడా విధ్వంసం చేశారన్న ఆయన, 100 రోజుల పాలనలో ఇందిరమ్మ రాజ్యంపై సంపూర్ణ సంతృప్తినిచ్చినట్లు వెల్లడించారు. గత పదేళ్లలో ప్రభుత్వం పరిపాలనను బీఆర్ఎస్ అస్తవ్యస్తం చేసిందని, రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి దింపిందని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి దర్శనమే భాగ్యం అన్నట్లు ఉండేదని, తాము మాత్రం ప్రజల్లోనే ఉన్నామని తెలిపారు. అధికారం చేపట్టిన 24 గంటల్లోనే తొలి హామీ అమలు చేశామని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారని వివరించారు.

ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల పథకాన్ని ప్రారంభించామన్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చి చరిత్రను సృష్టించామన్నారు. బీఆర్ఎస్ టీఎస్‌పీఎస్సీని అవినీతికి అడ్డాగా మార్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రక్షాళన చేపట్టామని వివరించారు. శాసనసభ సమావేశాల్లో కడియం శ్రీహరి, అంతర్గత చర్చల్లో కేసీఆర్ మా ప్రభుత్వాన్ని మనుగడ సాగనీయం, పడగొడతామని బీఆర్ఎస్ వాళ్లు అన్నారు. అదేవిధంగా బీజేపీ నాయకులు డా.లక్ష్మణ్ కూడా పార్లమెంట్ ఎన్నికల తరవాత ఈ ప్రభుత్వం పడిపోతుందని అన్నారు. వీరి దగ్గర ఉన్నది 39, వారి దగ్గర ఉన్నది 8మంది ఎమ్మెల్యేలు. ఏ లెక్కలు కూడిన కూడా వీళ్లకు లెక్క కుదరదు.

వాళ్లిద్దరు కలిసి మా ప్రభుత్వంపై కుట్రలు చేస్తే తప్ప, వాళ్లు అనుకుంటున్న కార్యాచరణ జరగగదు. అలా చేస్తే మేమైనా చూసస్తూ ఊరుకుంటామా? అంటు మండి పడ్డారు. గతంలో ఈడీ వచ్చాక మోదీ వచ్చేవని, నిన్న మాత్రం మోదీ, ఈడీ కలిసే వచ్చాయని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. 12 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని సర్వేలన్నీ చెబుతున్నాయని తెలిపారు. మమ్మల్ని దెబ్బతీసేందుకు బీజేపీ-బీఆర్ఎస్ చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రానికి మోదీ చేసిందేమీ లేదని, ప్రధానిగా ఆయన చౌకబారు ప్రకటనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణను అవమానించిన మోదీకి ఇక్కడ ఓట్లు అడిగే అర్హత లేదని రేవంత్ మండిపడ్డారు.

# కాంగ్రెస్‌లో చేరిన మరో గులాబీ సిట్టింగ్ ఎంపీ

**హైదరాబాద్, :** బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ తగిలింది. పార్లమెంట్ ఎన్నికల వేళ గులాబీ పార్టీలో వరుస రాజీనామాల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఇతర నేతలు పార్టీకి రాజీనామా చేయగా.. తాజాగా మరో సిట్టింగ్ ఎంపీ గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. వరంగల్ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ పసూనూరి దయాకర్ బీఆర్ఎస్ పార్టీకి ఇవాళ రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధినేతకు కేసీఆర్‌కు పంపారు. గులాబీ పార్టీని వీడిన దయాకర్ అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఇవాళ దయాకర్ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన ఎంపీ దయాకర్.. ఇవాళ బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరడం గమనార్హం. అయితే, బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ టికెట్‌ను ఈ సారి దయాకర్‌కు కాకుండా మాజీ మంత్రి కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు కేసీఆర్ కేటాయించిన విషయం తెలిసిందే. టికెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురైన పసూనూరి గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి.. హస్తం తీర్థం పుచ్చుకున్నారు.

# ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



## 7 నెలల పిఆర్సి బకాయిలు విడుదల చేయాలి

### 18 నుండి నల్ల బ్యాడ్జీలతో నిరసన,25 నుంచి సమ్మెకు వెళ్తాం

### సెకండ్ ఏ ఎన్ ఎం ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పడాల మమత వెల్లడి

జగిత్యాల మార్చి16 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) : వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు మూడు నెలల నుండి జీతాలు ప్రభుత్వం చెల్లించకున్న విధులు నిర్వహిస్తున్న అత్యవసర విభాగాన్ని విస్మరించడం తగదని వెంటనే జీతాలు చెల్లించాలని సెకండ్ ఏ ఎన్ ఎం ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పడాల మమత డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కోటిలోని ఎన్ హెచ్ ఎం కార్యాలయంలో సి ఎఫ్ డబ్ల్యు కమిషనర్ కర్ణన్ కు ఎన్ హెచ్ ఎం ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కవ్వం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి బూర నరేష్ కుమార్, 2వ ఏ ఎన్ ఎంల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పడాల మమత, ప్రధాన కార్యదర్శి. కోయేరే అనురాధ , కోశాధికారి ధనలక్ష్మి,ఉపాధ్యక్షురాలు కవిత, ఆర్ బి ఎస్ కే డాక్టర్లు, ఫార్మసిస్టులు నాయకులు కలిసి శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులతో కలిసి మమత మాట్లాడుతూ గత మూడు నెలలుగా 17వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎలాంటి జీతభత్యాలు లేకున్నా ఎండనక మేము ప్రయాణం చేస్తూ పనులకు ఆటంకం కల్పించకుండా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్నా ప్రభుత్వం పట్టించికోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేలు,మంత్రులు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసి రెగ్యులరైజ్ చేయడ0తో పాటు జీతాలు, పీఆర్సీ గురించి మా గోడు వెళ్లబోసుకున్నామని వివరించారు. ఆరు గ్యారంటీలతో పాటు వలు పథకాలకు బడ్జెట్ కేటాయిస్తున్న ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న 17వేల మంది కుటుంబాలు నెలసరి జీతభత్యాలతో కాలం వెళ్ళదిస్తున్నారని ,ఇందులో ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎంలతో సహా చాలా రకాల క్యాడర్స్ ఉన్నాయని ఇప్పటికైనా మాకు మూడు నెలల జీతాలతో పాటు మాకు రావాల్సిన 7 నెలల పిఆర్సి బకాయిలు ఇప్పించి మా ఎన్ హెచ్ ఎం కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కింద మేము పనిచేస్తున్నా మమ్మల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఫర్మెంటు ఉద్యోగులకు లెక్కలేనన్ని వరాలు ఇస్తున్నా ప్రభుత్వం గ్రామాల్లో, పట్టణాల్లో రేయింబవళ్లు పనిచేస్తున్న మేము పాపం చేశామని జీతాలు కూడా సరిగా ఇవ్వడంలేదని అలాగైతే మా కుటుంబాలు రోడ్డునపడే ప్రమాదముందని ఆందోళన వ్యక్త పరిచారు. కాంట్రాక్ట్ పదమే తెలంగాణలో ఉండదని చెప్పిన గత ప్రభుత్వం మమ్మల్ని నిర్లక్ష్యం చేసిందని చెబుతూ మేము గత రెండు దశాబ్దాల నుంచి పనిచేస్తున్నామని క్రమబద్ధీకరణ చేయపోగ ఎన్నడు మాకిలాంటి జీతాల సమస్య ఏర్పడలేదని మమత ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు జీతాల కోసం మూడు నెలల నుంచి వేచి చూశామని, ఓపిక నశించిందని తెలిపారు. వెంటనే 3 నెలల జీతాలు, పీఆర్సీ బకాయిలు చెల్లించాలని లేదంటే ఎన్ హెచ్ ఎం జాయింట్ ఆక్షన్ కమిటీ తరపున ఎన్ హెచ్ ఎంలో ఉన్న అన్ని క్యాడర్ల ఉద్యోగులం కలిసి ఈనెల18 న బ్లాక్ బ్యాడ్జిలతో నిరసన తెలుపుతామని, ప్రభుత్వం పట్టించుకోకుంటే 25 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని ఉద్యోగుల పక్షాన పడాల మమత ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కవిత,మని, హైమవతి, శ్యామల,పద్మ, జ్యోతి, మమదేవి, శైలజ, వసంత, సుప్రియ, సమీ, తిరుమల్ రెడ్డి,మేరీ తో పాటు వివిధ కేడర్లకు సంబంధించిన 70 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించిన సూపర్వైజర్ జ్యోతి



గొల్లపల్లి మార్చి 16 జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన ఆహారంపై తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలకు పెట్టే అనుబంధ పోషకాహారం గురించి, తల్లులలో ఉన్న రక్తహీనత, పిల్లల బరువులు తీయించడం గురించి తల్లులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీమంతాలు, అన్నప్రాసన చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి అంగన్వాడి టీచర్లు వి రమాదేవి ఎస్ రమాదేవి స్వప్న, జలజ తల్లులు పాల్గొన్నారు

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం




రుద్రంగి, మార్చి 16, (ప్రజాకలం ప్రతినిధి) రుద్రంగి మండలకేంద్రంలో ఎంపిపి గంగం స్వరూప మహేష్ అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు హాజరై మండలంలోని ఆయా గ్రామాల సమస్యలు, పరిష్కారాలు వెల్లడించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోడెద్దుల బండిలా ఉంటే పరిపాలన సక్రమంగా ఉంటుందని ఎంపిడీవో నటరాజ్ అన్నారు. మండలంలో ఏమైన సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే దిశగా పనిచేస్తామని జడ్పీటిసి గట్ల మీనయ్య అధికారులకు సూచించారు. తాగునీటి సమస్య ఏమైన ఉంటే సత్వరమే పరిష్కరించాలని, రానుంది వేసవి కాలమని, ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా చూసుకునే భాద్యత అధికారులపై ఉందని ఎంపిపి గంగం స్వరూప మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ఎంఆర్వో శ్రీలత, వైస్ ఎంపిపి పిసరి భూమయ్య, ఫాక్స్ చెర్మెన్ ఏలేటి చిన్నారెడ్డి, మరియు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపావాస దీక్షలో ఉండి మానవత్వం చాటుకున్న రిజ్వాన్

### - రక్తదానం చేసిన యువకునికి పలువురి అభినందన

మెట్ పల్లి మార్చి16(ప్రజాకలం ప్రతినిధి): ఏ సమయంలో అయిన, ఎక్కడ అయిన ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉంది అంటే ముందుగా స్పందించి రక్తదానం చేసే సామాజిక సేవకుడు మహమ్మద్ రిజ్వాన్. అతను ప్రతి 3 నెలలకి ఒకసారి



తప్పకుండా రక్తదానం చేస్తూ ఇప్పటికి 14వ సారి రక్తదానం చేస్తాడు. పవిత్ర రంజాన్ ఉపావాస దీక్షలో ఉండి కూడా అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం అని సమాచారం తెలయగానే మానవత్వంతో వెంటనే స్పందించి రక్తదానం చేసిన మహమ్మద్ రిజ్వాన్.వివరాల్లోకి వెళితే.. మెట్ పల్లి పట్టణంలోని సాయి సంజీవని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లావణ్య అను మహిళకి అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ బంధువులు సోషల్ మీడియాలో సమాచారం తెలుపగా రిజ్వాన్ వెంటనే స్పందించి స్వచ్చందంగా బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇచ్చారు. అత్యవసర సమయంలో మానవత్వంతో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన రిజ్వాన్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువజన సంఘాల సభ్యులు, మైనారిటీ నాయకులు, పేషెంట్ బంధువులు, అభినందించారు.

## ఐజెయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికీ సన్మానం



మెట్ పల్లి, మార్చి 16 (ప్రజాకలం ప్రతినిధి) :పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, సుజిత్ రావు నివాసంలో మల్లాపూర్ మండల టియుడబ్ల్యూజె- ఐజెయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గన్ని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఘనంగా సన్మానించారు.ఐజెయు అధ్యక్షులు గుగ్గిళ్ల రాజశేఖర్(సూర్య పత్రిక),ఉపాధ్యక్షుడు సబావత్ మల్లేష్(ఆంధ్ర ప్రభ పత్రిక),ప్రధాన కార్యదర్శి నిమిషకవి రాజేష్ ను (ప్రజా జ్యోతి పత్రిక) శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, బద్దం రామచందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్, వెంకటగిరి, ఇప్పపల్లి గణేష్, మొగిలి రాజేందర్,సూర్యనారాయణ ఉన్నారు

## పది విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పంపిణీ




మెట్ పల్లి, మార్చి 16 (ప్రజాకలం ప్రతినిధి) :పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్, ఉర్దూ మీడియం స్కూళ్లలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష అట్టలు, పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం లైన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు మాట్లాడుతూ సోమవారం నుండి ప్రారంభమయ్యేపదవ తరగతి పరీక్షలో ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత పొందాలని విద్యార్థులకు సూచించారు. ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని, మానసికంగా ఉల్లాసంగా ఉంటూ పరీక్షలపై దృష్టి పెట్టాలన్నారు. పరీక్షల గురించి ఏ ఒక్క విద్యార్థి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం కనక తార, లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు, జాయింట్ సెక్రెటరీ మర్రి భాస్కర్, క్యాషియర్ ఇల్లెందుల శ్రీధర్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, నాంపల్లి చిన్న శ్రీనివాస్, ఇల్లెందుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలన పారదర్శకంగా కొనసాగాలి

### - 6 నెలల్లో యావర్ రోడ్డును 100 ఫీట్లు విస్తరిస్తాం

### - రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, రూ.100కోట్ల నిధులు అయినా కేటాయిస్తాం

### - సిటిజన్ చార్ట్ ప్రకారం సేవలందించాలి - ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

### - తాగు నీటి సరఫరా వేళలు ప్రజలకు తెలియజేయాలి



జగిత్యాల మార్చి16( ప్రజాకలం జిల్లా ప్రతినిధి): జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ను ఎమ్మెల్సీ జీవన్రెడ్డి అభినందించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. 1994 ఎన్నికలకన్నా ముందు అందరిని ఒప్పించి, ఎటువంటి పరిహారం చెల్లించకుండ పరస్పర ఒప్పందంతో 40ఫీట్ల యావర్ రోడ్డును 60ఫీట్లకు విస్తరించామని గుర్తు చేశారు. 2014 తర్వాత 60ఫీట్ల రోడ్డును 100ఫీట్లు విస్తరించాలని తీర్మానం చేసినా, ప్రభుత్వం ఆమోదం తెలిపేందుకు ఐదేళ్లు నాన్చిందన్నారు. రోడ్డు విస్తరణకు ఆమోదం తెలిపిన తర్వాత విస్తరణ కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితమైంది. రోడ్డు విస్తరణలో చెల్లించాల్సిన పరిహారం చెల్లించకపోవడంతో విస్తరణ పనులు మూలనపడ్డాయి. రోడ్డు విస్తరణ కోసం పరస్పర ఒప్పందం ద్వారా ఒప్పించాలి లేనిపక్షంలో పరిహారం చెల్లించాలి. నిధులు సమకూర్చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలపై ఉందన్నారు.గత ప్రభుత్వం రోడ్డు విస్తరణకు కావాల్సిన నిధులు సమకూర్చకుండ కేవలం మాటలతో కాలం వెళ్లదీసింది.దీంతో రోడ్డు విస్తరణ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. యావర్ రోడ్డు విస్తరణలో ఎంతమొత్తం పరిహారం చెల్లించాల్సి వస్తుందో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అంచనాలు రూపొందించారని అన్నారు. యావర్ రోడ్డు విస్తరణకు అవసరమైతే రూ. 100కోట్లయినా కేటాయిస్తామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోపు ఆరు నెలల్లో యావర్ రోడ్డు 100 ఫీట్లకు విస్తరణ చేపడుతామన్నారు.పరిహారం చెల్లింపు కోసం రూ.100కోట్లు అయినా కేటాయించి విస్తరణ చేపడుతామని ఎమ్మెల్సీ జీవన్రెడ్డి హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ పదవి కాలం మరో ఏడాది ఉన్నదని పదవి కాలం ముగిసేలోపు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి. రూ. 100కోట్ల నిధులుకేటాయింపజేస్తామన్నారు. బైపాస్ రోడ్డు రాజీవ్ గాంధీ విగ్రహం నుండి కరీంనగర్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ కోసం రూ.14కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు చేశామని అన్నారు.బైపాస్ రోడ్డుతో యవర్ రోడ్డు పై ట్రాఫిక్ తగ్గిందన్నారు. నర్సింగాపూర్ బైపాస్ రోడ్డును కూడా అభివృద్ధి చేస్తామన్నారు. ఎల్ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం వరకు లింక్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించి, పూర్తి చేస్తామన్నారు.జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పదవి బలహీనవర్గాల మహిళకు కేటాయించిన స్థానాన్ని సంవత్సర కాలం నుండి భర్తీ చేయకుండ, చట్టంలో లొసుగు నెపంలో రాజ్యాంగ బద్దంగా బలహీన వర్గాల మహిళకు కేటాయించబడిన చైర్పర్సన్ పదవి స్థానాన్ని ఇతర వర్గాలకు కేటాయించి, మహిళలపట్ల వివక్షచూపారన్నారు. ఏడాదికాలంగా మున్సిపల్ పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. పాలనను గాడిలో పెట్టాల్సిన బాధ్యత నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పై ఉందన్నారు. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెల్లడం తో, స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న స్థానాలు భర్తీ చేస్తేనే అధ్యక్ష ఎన్నిక నిర్వహించాలనే నిబంధనలను సవరించి, ఖాళీల భర్తీతో సంబంధం లేకుండ చట్టంలో మార్పులు చేసి, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవి, మండల పరిషత్ అధ్యక్ష స్థానం భర్తీ ప్రక్రియ పూర్తయిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల మున్సిపాలిటీ ప్రత్యేకత గుర్తింపు పొందింది. తాగునీటి సమస్య తలెత్తకుండ ప్రతి రోజు తాగునీరు సరఫరా చేశామన్నారు. వేసవి కాలం దృష్టా నిత్యం తాగునీరు సరఫరా సమయం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వార్డుల వారీగా తాగునీటి సరఫరా వేళలు వెల్లడించాలన్నారు. తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండ ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వారి వివరాలు పారదర్శకంగా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మున్సిపల్ పాలకవర్గంపై ఉందన్నారు.పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, వీటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సిటిజెన్ చార్ట్ ప్రకారం సేవలదించాలి.. గతంలో మున్సిపాలిటీలో ఉన్న గ్రీవెన్స్ చార్ట్ లేకపోవడంపై ఎమ్మెల్సీ జీవన్రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే గ్రీవెన్స్ చార్ట్ ఏర్పాటు చేసి, తదనుగుణంగా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అనుమతుల కోసం ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి. ఏడాదికాలంగా మున్సిపల్ పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. 200 యూనిట్ల లోపు బిల్లు వచ్చే వినియోగదారులు గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారు స్థానిక సంస్థల కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు.దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేకంగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్కు సూచించారు. ఎన్నికల నిబంధనల నెపంలో ప్రజలకు అందించే సేవలను నిలుపదల చేయవద్దని అధికారులను ఆదేశించారు.ఉమ్మడి రాష్ట్రంలో 2014కు పూర్వం మున్సిపాలిటీల్లో చేపట్టిన పథకాలు మినహా అదనంగా చేపట్టినవి ఏమీ లేవన్నారు. 2014లో జగిత్యాల మున్సిపాలిటిలో ఉన్న సౌకర్యాలతో సిరిసిల్ల, సిద్ధిపేట మున్సిపాలిటీలతో పోల్చి చూడాలన్నారు. 2014 పూర్వం కాంగ్రెస్ పాలనలో జేఎన్టీయూ కళాశాల, వ్యవసాయ కళాశాల, న్యాక్ శిక్షణా కేంద్రం, శాతవాహన యూనివర్సిటీ పశువైద్య కళాశాల ఏర్పాటు చేశాం. 2014కు పూర్వం సిద్ధిపేట, సిరిసిల్లలో జగిత్యాలలో ఉన్న సౌకర్యాలు లేవని స్పష్టం చేశారు. 2014 తర్వాత సిరిసిల్ల సిద్ధిపేట మున్సిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి జగిత్యాల మున్సిపాలిటీలో చేపట్టకపోవడానికి కారణం ఎవరు.. బాధ్యులు ఎవరని నిలదీశారు. రోడ్డు విస్తరణ చేపట్టకపోవడానికి స్థానిక పాలకులు బాధ్యులన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు 200 యూనిట్ల లోపు బిల్లింగ్ ఉన్నవారు దరఖాస్తు చేసుకోనివారు, దరఖాస్తు చేసుకోవాలని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2008లో 90 గజాల స్థలంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి. డబల్ బెడ్ రూం ఇళ్లలో సైతం మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, విద్యుత్ సరఫరా కల్పించి, రెండు నెలల్లో వసతులు కల్పించాలన్నారు. మున్సిపల్ పాలక మండలి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రుద్రంగి, మార్చి 16, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. అలాగే అలయం ముందు ధ్వజస్థంభం ప్రతిష్టించారు. ప్రతిష్ఠ మహోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భగవంతుడి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 28 న మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఎన్నికలు

మెట్ పల్లి, మార్చి 16 (ప్రజాకలం ప్రతినిధి) :ఈ నెల 28 గురువారం రోజున మెట్ పల్లి బార్ అసోసియేషన్ కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు ఎన్నికల అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, కోటగిరి వెంకటస్వామి, పసునూరి శ్రీనివాస్ లు తెలిపారు. శనివారం 153 మంది న్యాయవాదులతో కూడిన ఓటరు లిస్టుని నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఏప్రిల్ 1, 2024 నుండి మార్చ్ 31, 2025 కాలానికి సంబంధించి ఎగ్జిక్యూటివ్ బాడీ సెలక్షన్ కోసం ఈ నెల 18 నుండి 20 వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. 22 వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచిన వారికి ఈ నెల 28 రోజున ఎన్నికలు నిర్వహించి అదేరోజు ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు. స్టేట్ బార్ కౌన్సిల్ నిబంధనలు మరియు మార్గదర్శకాల ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు పేర్కొన్నారు.



## ఘనంగా పొట్టిశ్రీ రాములు జయంతి





మెట్ పల్లిమార్చి16(ప్రజాకలం ప్రతినిధి): అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని గాంధీ చౌరస్తాలో గల గాంధీ విగ్రహం ముందు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారం లింబాద్రి, మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ మాట్లాడుతూ త్వరలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని పున ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కోటా సుమన్, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎల్ మీ రవి, దొంతుల లక్ష్మీనారాయణ, కొత్త నవీన్, చకినం కేదార్నాథ్ ,చాడ సురేష్, కోట జీవన్, బండారి ప్రసాద్, పడిగెల పవన్, చిట్టి మిల్లి శ్రీనివాస్, అనంతుల రమేష్ ,ఎలగందుల సంతోష్, ఎలగందుల వేణుగోపాల్, పడిగెల పవన్, గంప శ్రీనివాస్, కట్కూరి రాజు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం

**- లోక్ అదాలత్ లో 388 కేసుల పరిష్కారం**

**- మెట్ పల్లి మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్**




మెట్ పల్లి మార్చి16(ప్రజాకలం ప్రతినిది): రాజీమార్గమే రాజ మార్గమని మెట్ పల్లి మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్ అన్నారు శనివారం రోజు నేషనల్ లోక్ అదాలత్ మెట్ పల్లి మున్సిఫ్ కోర్టులో జరిగింది.లోక్ అదాలత్ లో క్రిమినల్ కేసులు 370 ,సివిల్ కేసు ఒకటి ,బ్యాంకు కేసులు రెండు, బిఎస్ఎన్ఎల్ కేసులు 15 రాజీ మార్గంలో కక్షిదారులు పరిష్కారం చేసుకోవడం జరిగిందని మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్ తెలిపారు. మరియు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు ఓజ్జల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తెడ్డు ఆనంద్ న్యాయవాదులు వెంకటస్వామి, శంకర్ రెడ్డి, వెంకట నరసయ్య ,భూమేశ్వర్, శ్రీనివాస్, హఫీజ్, జిల్లావెంకటేశ్వర్లు, భానుమూర్తి ,స్రవంతి,సుధాకర్, నరసయ్య ,శేఖర్ , జగన్ ,రాజేందర్, భూషణ్, రాజేందర్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ఇద్దరిని పట్టుకున్న పోలీసులు




మెట్ పల్లి మార్చి16 (ప్రజాకలం ప్రతినిధి): మార్కెట్ ఏరియా లో మార్చి10న దానాలకోట శ్రీనివాసుకు చెందిన ఆటో దొంగతనం కేసులో, శనివారం రోజు షేక్ అలీ,షేక్ ఫాజిల్ నిజామాబాద్ కు చెందిన ఇద్దరు దొంగల ను వెంకట్రావుపేటలో పట్టుకొని వారి వద్ద నుండి ఆటోను సీజ్ చేసి, వాళ్ళను అదుపులోకి తిసుకోవడం జరిగిందని మెట్ పల్లి ఎస్సై ఎం.చిరంజీవి అన్నారు.

## విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి

**- గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ జే.రవీందర్**

**- 6వ రోజు కొనసాగిన గాయత్రి కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం**

పెద్దపల్లి,మార్చి16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలని గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల ప్రిన్సిపాల్ జే.రవీందర్ అన్నారు.పెద్దపల్లి మండలం మారేడు కొండ గ్రామంలో గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 6వ రోజు నిర్వహిస్తున్న ప్రత్యేక శిభిరానికి ప్రిన్సిపాల్ జే.రవీందర్ హాజరై మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యాసిస్తున్న నేటి యువత సమాజసేవ పట్ల కూడా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ ఆరు రోజుల పాటు విద్యార్థులు చేసిన సేవాకు వారిని అభినందించారు.అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో గల నర్సరీని సందర్శించి మునుగ,టేకు,చామంతి, ఉసిరి,జామ,దానిమ్మ,సీత ఫలం మొక్కలను పరిశీలించారు.వేణుగోపాల స్వామి దేవాలయం ఆవరణలో గల పిచ్చి మొక్కలను,చెత్తను తొలగించారు.ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్ ఏ.సమద్,అధ్యాపకులు సదానందం,ఆమని,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




## పవిత్ర రంజాన్ వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**- మెట్ పల్లి డిఎస్పి ఉమా మహేశ్వర రావు**





మెట్ పల్లి మార్చి 16 (ప్రజాకలం ప్రతినిధి): రాబోవు రంజాన్ పండుగ పర్వదినాల సందర్భంగా మైనారిటీ నాయకుల తో శనివారం రోజు మెట్ పల్లి డిఎస్పీ కార్యాలయంలో పీస్ మీటింగ్ జరిగినది. రాబోవు రంజాన్ పర్వదిన పండుగ సందర్భంగా శనివారం రోజు డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ ఉమా మహేశ్వర రావు శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మన భారత దేశం బిన్నత్వంలో ఏకత్వన్ని చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది అని అన్నారు, పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగను నిర్వహించుకోవలని తెలిపారు, అన్ని కులాల మతాల పండుగ పర్వదినాలను శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు, మత సామరస్యం గురించి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు, శాంతి భద్రతలు అదుపులో వుంటెనే అబివృద్ధి జరుగుతుంది అని తెలిపారు. ముఖ్యంగా మత సామరస్యానికి ప్రతీకగా మెట్ పల్లి డివిజన్ వుందని తెలిపారు, మెట్ పల్లి డివిజన్ పరిధిలో అన్ని మతల కులాల వారు సోదర భావంతో మెలగడం మంచి సంప్రదాయమన్నారు, సోషల్ మీడియాలో మత ఘర్షణల ప్రేరేపిత వార్త ఏదైనా వస్తే నమ్మవద్దని తెలిపారు, వెంటనే పోలీసువారికి తెలుపాలని సూచించారు, పట్టణలలో గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగిన పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మరియు 100 ఫోన్ చేసి తెలిపినచో వెంటనే సమ్యసను పరిష్కరిస్తాం అని తెలిపారు.

పుకార్లు నమ్మవద్దని తెలిపారు, ముస్లిం సోదరీ సోదరులకు పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని మసీదు వద్ద పటిష్టమైన చర్యలు చేపడతాం అని అన్నారు. నమాజ్ టైంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని సీఐ కి ఆదేశాలు జారీ చేశారు, మజీదు ల వద్ద ఎలాంటి ట్రాఫిక్ ఆంక్షలు ఉండవని ముస్లిం సోదరులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి సీఐ పీ నవీన్ మెట్పల్లి ఎస్సై చిరంజీవి మర్కజి ఇంత జామి కమిటీ మిల్లత్- ఏ- ఇస్లామీయా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ కుతుబుద్దీన్ ఫాషా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు షాఖిర్, కౌన్సిలర్ మన్నేకాన్ ఈద్గా కమిటీ అధ్యక్షులు మహమ్మద్ షకిల్ ఉపాధ్యక్షులు షేక్ సాజిద్ మర్కజి కమిటీ ఉపాధ్యక్షులు సాదక్, నయీమ్, ఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ అఖిల్, మెట్పల్లి మసీద్ సదర్లు భారీ, వాజిత్,వఖిల్ మైనార్టీ నాయకులు షేక్ వఖిల్,అలీం, జియా, చంద్, అజార్,మసూద్, తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి బహిరంగ సభ కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్**

**- 1600 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు**

**- అధికారులకు, సిబ్బందికి బందోబస్తు సందర్భంగా పూర్తి వివరాలతో బ్రీఫింగ్ ఇచ్చిన జిల్లా ఎస్పీ**




జగిత్యాల క్రైమ్, మార్చి 16 (ప్రజాకలం ప్రతినిధి) : సోమవారం రోజున జిల్లా కేంద్రంలో జరుగు ప్రధానమంత్రి బహిరంగ సభ కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. శని వారం జిల్లా కేంద్ర లో గల డి.ఎస్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన బందోబస్తు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని అధికారులకు, సిబ్బందికి పూర్తి వివరాలతో బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తు లో దాదాపు 8 జిల్లాల నుండి దాదాపు 1600 మంది అధికారులు సిబ్బంది పాల్గొననున్నారు. బందోబస్తును సెక్టార్ల గా విభజించి ఎస్పి మరియు అదనపు ఎస్పి స్తాయి అధికారులను బాధ్యులుగా నియమించడం జరిగింది. బందోబస్త్ కి వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లనే పూర్తి చేసినట్లు తెలిపారు. సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను పూర్తి అప్రమత్తతో ఐడి కార్డులను తప్పనిసరిగా ధరిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. హెలికాప్టర్ వద్ద విధులు నిర్వహించేవారు అలర్ట్ గా ఉండాలని హెలికాప్టర్ వద్దకు ఎవరిని రానివ్వకూడదని సూచించారు. ప్రతి అధికారి బందోబస్తు కేటాయించిన ప్రాంతం పై పూర్తి అవగాహన మరియు చేయవలసినటువంటి డ్యూటీ గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. డ్యూటీ ప్రదేశం నుంచి ఎవరు ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్ళకూడదు అని డ్యూటీ పరంగా లేదా ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీ లు రఘు చందర్, ఉమామహేశ్వరరావు, ఇతర జిల్లా నుంచి వచ్చిన డిఎస్పీలు సి.ఐలు, ఎస్సైలు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా

## జగిత్యాలలో ట్రాఫిక్ ఆంక్షలు

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్**

జగిత్యాల క్రైమ్, మార్చి 16 (ప్రజాకలం ప్రతినిధి) : ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 18న జగిత్యాల లో బహిరంగ సభ సందర్భంగా పలు ఏరియాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా కేంద్రం లోనికి ఆదివారం సాయంత్రం నుండి సోమవారం సాయంత్రం వరకు భారీ వాహనాల అనుమతి లేదు అన్నారు. ఆదివారం, సోమవారం ఎటువంటి డ్రోన్లు పట్టణంలో ఎగురవేయ డానికి అనుమతి లేదు అన్నారు. అదే రోజు SSC పరీక్ష ఉండటంతో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వీలైనంత త్వరగా చేరుకొవాలని సూచించారు.




ట్రాఫిక్ డైవర్షన్.

కరీంనగర్ నుండి నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలు ధరూర్ పెద్ద కెనాల్ బైపాస్ ద్వారా కోరుట్ల వైపు వెళ్ళవలసి ఉంటుంది. నిజామాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్లే వాహనాలు తాటిపల్లి బైపాస్ ద్వారా ధరూర్ పెద్ద కెనాల్ మీదుగా వెళ్ళవలసి ఉంటుంది.

ధర్మపురి నుండి కరీంనగర్ వైపు వెళ్లేవారు తమ వాహనాలను పొలాస నుండి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా, ధరూర్ పెద్ద కెనాల్ వైపు వెళ్ళవలసి ఉంటుంది.

కరీంనగర్ నుండి ధర్మపురి వైపు వెళ్లేవారు తమ వాహనాలను ధరూర్ పెద్ద కెనాల్ వైపు నుండి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా పొలాస వైపు వెళ్ళవలసి ఉంటుంది. ధర్మపురి నుండి నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలు పొలాస నుండి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా, ధరూర్ పెద్ద కెనాల్ బైపాస్ ద్వారా కోరుట్ల వైపు వెళ్ళవలసి ఉంటుంది.

### మార్కెట్ డిమాండ్ అనుగుణంగా మన నైపుణ్యాలను

# అప్‌డేట్ చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - టాస్క్ సెంటర్ ను యువత వినియోగించుకొని తమ నైపుణ్యాలను పెంచుకోవాలి**

**యువత లక్ష్యాల సాధనకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం - టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి,మార్చి16:(ప్రజా కలం ప్రతినిధి)మన కెరియర్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే మార్కెట్ డిమాండ్ ప్రకారం ఎప్పటికప్పుడు మన నైపుణ్యాలను అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి పట్టణంలోనీ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న జిల్లా సమాఖ్య భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన టాస్క్ నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రస్తుతం విద్యార్థులకు విద్యార్హతలతో పాటు ఇతర నైపుణ్యాలు ఉంటే ఉపాధి లభిస్తుందని,మార్కెట్ లో వివిధ కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు ముందస్తుగా అందించి ఉద్యోగ నిర్వహణకు వారిని సన్నద్ధం చేసేందుకు నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఉపయోగపడతాయని అన్నారు.రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలో టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభించామని,జూన్ మాసంలో కంపెనీలు ఉపాధి డ్రైవ్ చేపడతాయని,అంతకంటే ముందు ఒక బ్యాచ్ కు శిక్షణ అందించి వారిని సన్నద్ధం చేసేందుకు టాస్క్ సెంటర్ త్వరగా ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని,టాస్క్ సెంటర్ ద్వారా విద్యార్థులకు 110 కు పైగా వివిధ రకాల కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని,ఈ అవకాశాలను యువత వినియోగించుకొని జీవితంలో ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.మన జీవితంలో ఆశించిన లక్ష్యాన్ని సాధించేందుకు మన నైపుణ్యాలను ఎప్పటి కప్పుడు అప్ డేట్ చేసుకోవాలని,నూతన అంశాలను ఎప్పటికప్పుడు నేర్చుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.యువత నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు సంపూర్ణ సహకారం అందిస్తామని,వారికి అవసరమైన గైడెన్స్,నైపుణ్య శిక్షణను టాస్క్ సెంటర్ అందిస్తుందని అన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,యువత భవిష్యత్తుకు భరోసా కల్పించడానికి టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుంద ని,ఉద్యోగం కోసమే కాకుండా చిన్న,చిన్న వ్యాపారాలు ప్రారంభించడం కోసం అవసరమైన గైడెన్స్ సైతం టాస్క్ సెంటర్ అందిస్తుందని అన్నారు.పోటీ ప్రపంచంలో మనం నిలదొక్కుకోవా లంటే మన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవాలని,ప్రపంచంలో వస్తున్న మార్పులకు సన్నద్ధం కావాలని,గతంలో కేవలం విద్యార్హతలతో మాత్రమే ఉద్యోగాలు లభించాయని,ప్రస్తుతం విద్యార్హతలతో పాటు తప్పనిసరిగా నైపుణ్యాలు,కమ్యూనికేషన్స్ స్కిల్స్ చాలా అవసరమని అన్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో 1500 మందికి పైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని,వారిలో 300 మందికి పైగా విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయని,500 మంది ఎంపిక ప్రక్రియలో ఉన్నారని,అవసరమైన శిక్షణను అందించేందుకు టాస్క్ సెంటర్ కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.టాస్క్ సెంటర్ వద్ద అవసరమైన ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని భవిష్యత్తు అవసరాల దృష్ట్యా టాస్క్ సెంటర్ ను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని,పెద్దపల్లి జిల్లాలోని యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రివర్యులు సంపూర్ణ సహకారం అందజేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ,పోటీ ప్రపంచంతో సమాంతరంగా పెద్దపెల్లి యువత ఎదిగేందుకు విద్యతో పాటు నైపుణ్యాల అభివృద్ధి అవసరమని,దీనికోసం ప్రత్యేకంగా టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేసిన రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రికి,పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ను యువత పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని,ఇక్కడ నైపుణ్యం గల అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని,మార్కెట్ డిమాండ్ అనుగుణంగా అవసరమైన కోర్సులను పూర్తి చేసి ఉపాధి సాధన దిశగా యువత ముందుకు సాగాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ,రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల ప్రకారం పెద్దపల్లి జిల్లాలో టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 12 టాస్క్ కేంద్రాలు ఉన్నాయని,750 పైగా విద్యా సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఇప్పటివరకు 18,000 మంది ఫ్యాకల్టీ 9 లక్షల పైగా యువతకు టాస్క్ ద్వారా శిక్షణ అందించామని,110 పైగా కోర్సులకు శిక్షణ అందిస్తామని అన్నారు.టాస్క్ సెంటర్ ద్వారా యువతకు శిక్షణ అందించడంతోపాటు ప్రత్యేక ఉపాధి డ్రైవ్ లు,వినూత్న ఆలోచనలకు తోడ్పాటు అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను సైతం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ ఏ.గంగా ప్రసాద్,మునిసిపల్ కమిషనర్ వెంకటేష్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవ - 7,728 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు

## జిల్లాలో 45 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు - విద్యార్థులు ఒత్తిడి,ఆందోళనకు గురికాకుండా పరీక్షలు వ్రాయాలి

పెద్దపల్లి,మార్చి16:(ప్రజా కలం ప్రతినిధి)మార్చి18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించు పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు,విద్యార్థులు ఒత్తిడి,ఆందోళనకు గురికాకుండా పరీక్షలు వ్రాయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పదవ తరగతి పరీక్షలను షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నామని,జిల్లాలో 7,728 మంది పరీక్షలు వ్రాస్తున్నారనీ,వారి కోసం 45 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని,విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన డ్యూయల్ డెస్క్ లను అందుబాటులో ఉంచామని అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద అవకతవకలు జరగకుండా మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని తెలిపారు.పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు విద్యార్థులు,పరీక్ష డ్యూటీలలో పాల్గొనే సిబ్బంది మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ లను తీసుకురావడానికి నిషేధించామని,పరీక్ష కేంద్రాల్లోకి ఇతరులు రాకుండా విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఫోటో గుర్తింపు కార్డులు అందించామని,వాటిని తప్పనిసరిగా ధరించాలని అన్నారు.విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా



ప్రశాంతంగా పరీక్ష రాయాలని,ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు,సైన్స్ పరీక్ష మినహాయించి ప్రతి పరీక్ష ఉదయం 9-30 గంటల నుంచి మధ్యాహ్నం 12-30 గంటల వరకు జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు పరీక్ష ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 12-50 గంటల వరకు జరుగుతుందని,సైన్స్ పరీక్ష ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం,మధ్యాహ్నం నడుపుతున్నట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు హాల్ టికెట్స్,పరీక్ష ప్యాడ్,పెన్,పెన్సిల్, స్కేల్,షార్పనర్,ఎరేజర్,జామెట్రీ పరికరాలను మాత్రమే తీసుకొని రావాలని అన్నారు.పరీక్ష రాయడానికి ముందు ఓఎంఆర్ షీట్ లోని వివరాలను,పరీక్షా రాసే విద్యార్థినీ,విద్యార్థులు ఇన్విజిలేటర్ ధృవీకరించాలని,ప్రశ్నపత్రం జారీ అయిన వెంటనే,విద్యార్థులు తమ హాల్ టికెట్ నెంబర్ ను జారీచేయబడిన పశ్నాపత్రముపై విధిగా వ్రాయాలని, అభ్యర్థులు తప్పనిసరిగా ఓఎంఆర్ షీట్ లో మెయిన్ అన్సర్ షీట్ సీరియల్ నెంటర్ ను సంబంధిత గడిలో విధిగా వ్రాయాలని అన్నారు.ప్రధాన జవాబు పత్రంతో అదనపు సమాధాన పత్రం,పార్ట్-బి,గ్రాఫ్,మ్యాప్లను జత చెయాలని,దారంతో గట్టిగా కట్టాలని, పరీక్ష డ్యూటీలో ఉన్న సిబ్బంది, విద్యార్థులు పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్షా కేంద్రం వదిలి వెళ్లడానికి అనుమతించబడరని,పరీక్ష సమయంలో,ఒక అభ్యర్థి కాపీయింగ్/మాస్ కాపియింగ్ చేస్తే నిబంధనల ప్రకారం ప్రకారం డిబార్ చేసి తదుపరి పరీక్షలకు అనుమతించబడరని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైద్య సిబ్బందికి బీరువా విరాళం



ఎండపల్లి : మార్చి 16 (ప్రజా కలం ప్రతినిధి) ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామ వైద్య సిబ్బంది కోరిక మేరకు ఔషధాల నిల్వ, రిజిస్టర్ ల నిర్వహణ కోసం గ్రామానికి చెందిన సంగ రమేష్, ఏలేటి భాస్కర్ రెడ్డి లను బీరువా కావాలని కోరగా తక్షణమే స్పందించి శనివారం 11వేల రూపాయల విలువైన బీరువాను స్థానిక ఎంపీటీసీ గాజుల మల్లేశం సమక్షంలో సంగ రమేష్ ఏలేటి భాస్కర్ రెడ్డి లు వైద్య సిబ్బందికి బీరువా అందజేశారు. అడగగానే బీరువా అందజేసిన సంగ రమేష్ ఏలేటి భాస్కర్ రెడ్డి లకు వైద్య సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాచర్ల రమేష్, సంగ సంజీవ్, సింగారం గంగరాజు, ఈరు కుమార్, గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పిఎస్ఆర్



ఎండపల్లి : మార్చి 16 (ప్రజా కలం ప్రతినిధి) ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన తోడేటి రవి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పొనుగోటి శ్రీనివాసరావు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ బషీర్ లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు. వారి వెంట చుక్క శంకర్ రావు, జాడి రాజేశం నారాయణ గౌడ కులస్తులు ఉన్నారు.

# ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ - ప్రతి జిల్లాలో ఫిర్యాదుల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**- పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**




పెద్దపల్లి,మార్చి16:(ప్రజా కలం ప్రతినిధి)భారత ఎన్నికల సంఘం సాధారణ పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని,దీనిని పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి పార్లమెంటు కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల 2024కు షెడ్యూల్ విడుదల చేసిందని,దేశ వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు.దేశంలో 7 దశలలో పార్లమెంట్ సాధారణ ఎన్నికలు జరుగుతాయని,మన తెలంగాణలో పోలింగ్ నాలగవ దశలో మే 13 వ తారీఖు జరుగుతుందని,కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉంటుందని అన్నారు.ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎన్నికల కోడ్) అమలులోకి వస్తుందని,24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు,నాయకులకు సంబంధించిన హొర్డింగులు,నాయకుల ఫోటోలు,వాల్ రైటింగ్స్ తొలగించాలని,48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హొర్డింగులు,ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని,ప్రైవేట్ స్థలాలో ఉన్న హొర్డింగులు,ఫ్లెక్సీలు,ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్,జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు.రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు,సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు.ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే విధంగా వారి సమాచారాన్ని ముందస్తుగా సేకరించాలని,ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయాలని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓట్ల జారీలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని అన్నారు.ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు,మద్యం ఇతర ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని,జిల్లాలలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని,ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు ఎవరు ఎన్నికల దృష్ట్యా తీసుకోని వెళ్ళవద్దని అన్నారు.ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని,సదరు జప్తు పై ఎక్కడ ఆపిల్ చేయాలో ఆ వివరాలు రశీదులో నమోదు చేయాలని అన్నారు.రాజకీయ పార్టీలు,అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి వెంటనే అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు.శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.ఎన్నికల నిర్వహణ సందర్భంగా సామాజిక మాధ్యమాలలో ఎన్నికల యంత్రాంగంపై అపోహలు సృష్టించేలా వచ్చే ఫేక్ న్యూస్ లను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేసి ఖండించాలని అన్నారు.ఎన్నికల యంత్రాంగంపై నమ్మకం కోల్పోయే విధంగా అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఎన్నికల నిర్వహణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని,అందులో అవసరమైన మేర సిబ్బంది,వసతులు కల్పించాలని అన్నారు.అనుభవజ్ఞులైన అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలన్నారు.ఈ వీడియో సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారీ హనుమా నాయక్,కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీనివాస్,ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ లో పోషణ్ పక్వాడ కార్యక్రమ నిర్వహణ

**- పోషక ఆహార పద్ధత్తుల వినియోగాలని వివరించిన అంగన్వాడీ ఐ సి డి యస్ సూపర్ వైజర్ రమాదేవి**



మార్చి 16 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ జిల్లా 32వ డివిజన్ కమ్యూనిటీ హాల్ లో ఉర్సు సెక్టార్ ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు సూపర్వైజర్ శ్రీమతి బత్తిని.రమాదేవి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ ఈసారి మూడు అంశములు ఉన్నాయి. 1).పోషణ్ బి ,పడాయి బి. 2).గిరిజన సాంప్రదాయ ప్రాంతీయ మరియు స్థానిక ఆహార పద్ధతులు పోషక ఆహారం పై అవగాహన కల్పించడం. 3). గర్భిణీ ఆరోగ్యం మరియు శిశు చిన్న పిల్లల (ఐ వై సి ఎఫ్) ఆచరణ ప్రతి అంశములలో ఫోకస్ చేయాలి. ఈ విధంగా అంగన్వాడి టీచర్లు బాధ్యతయుతంగా విధులు నిర్వహిస్తూ హక్కుదారులందరికీ కూడా ఈ విధంగ అవగాహన కల్పించాలి. అలాగే ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుతూ ప్రతి ఇంట్లో నీటి గుంటను ఏర్పాటు చేసుకోవాలని తల్లులను కోరారు. ఈ సందర్భంగా అయిదుగురు పిల్లలకు అక్షరాభ్యాసము, ముగ్గురు పిల్లలకు అన్నప్రాసన ,ఇద్దరికీ గర్భిణీ స్త్రీలకు ఆహ్వానము చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి ,సరిత ,శ్రీలత, సవిత, కళ్యాణి, సునీత, ఏ.ఎల్.ఎం.సీ.కమిటీ సభ్యులు, ఏ .ఎన్.ఎం. నర్మదా,ఆశ, అంగన్వాడి హెల్పర్లు తల్లులు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసన ధర్నా చేపట్టిన టిఆర్ఎస్ నాయకులు

**- స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన నాయకులు అవకాశవాదులు**

**- ఏ ఒక్క కార్యకర్త అధైర్య పడవద్దు మీకు నేనున్నా**

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

మార్చి 16 ప్రజా కలం ప్రతినిధి: (వరంగల్/ వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుని ఖండిస్తూ టిఆర్ఎస్ అధిష్టాన పిలుపుమేరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలోవరంగల్ -ఖమ్మం జాతీయ రహదారిలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు రోడ్డుకి ఇరువైపులా వాహనాలు స్తంభించిపోగా ఎస్సై ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో వచ్చి వారిని నిలువరించారు.ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని, కవిత తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాటం చేసిన మహిళని ఆమె ఎన్నోసార్లు సైతం జైలుకి వెళ్లిందని ఆమెపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని ఆమెని కావాలని ఎన్నికల ముందే అరెస్టు చేయడం సరికాదని అంతకుముందు కోర్టులో స్టే తెచ్చుకుందని అరెస్టు చేయకూడదని కోర్టు ఆర్డర్ సైతం ఉన్న అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు ఇందులో రేవంత్ రెడ్డి పాత్ర, మోడీ ప్రమేయం ఉందని ఏది ఏమైనా తెలంగాణ లోపల టిఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టే పరిస్థితి నెలకొని ఉందని రాబోయే ఎంపీ ఎలక్షన్లలో మేమంటే ఏంటో నిరూపిస్తామని ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని,కొందరు నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడుతున్నారని కార్యకర్తలు వెళ్లడం లేదని నాయకులు మాత్రమే వెళుతున్నారని ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో జడ్పిటిసి మార్గం బిక్షపతి ఎంపీపీ అన్నమనేని అప్పారావు మాజీ సర్పంచులు మండల పార్టీ అధ్యక్షులు తుళ్ల కుమారస్వామి జిల్లా నాయకులు కంజర్ల మహేష్ నియోజకవర్గ ఇన్చార్జిలు సిలువేరు కుమారస్వామి ఎర్ర శ్రావణ్ కుమార్ పసునూరి రమేష్ గద్దం కుమార స్వామి పసునూరి క్రాంతికుమార్, కొండేటి సంపత్ నియోజకవర్గ మండల ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ రాజకీయ కుట్ర

**- జేడి సుమన్,హైకోర్టు న్యాయవాది**



మెట్ పల్లి మార్చి16(ప్రజాకలం ప్రతినిధి): రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్ట్ చేసిందనీ హై కోర్టు న్యాయవాది జేడీ సుమన్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సుప్రీం కోర్టు లో పిటిషన్ పై విచారణ జరుగుతు క్రమంలో ఈడి అరెస్టు చేయడం పైగా వారెంట్ లేకుండా కవితని ఎలా అరెస్ట్ చేస్తారని ఆయన మండిపడ్డారు.

2004 నుంచి 2014 మధ్య CBI సంస్థ 72 మంది పొలిటికల్ లీడర్ల పై విచారణ చేపడితే అందులో 43 మంది అంటే 54% ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు ఉన్నారు. అదే సంస్థ 2014 నుండి 2022 మధ్య పెట్టిన కేసుల్లో 95% విచారణలు కేవలం ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకుల మీదనే జరిగాయి.అలాగే ED సంస్థ కూడా 2014 కి ముందు వరకు ప్రతిపక్ష నాయకుల మీద పెట్టిన కేసులు 54% ఉంటే 2014 నుండి ఇప్పటివరకు అది 95% ఉంది అంటే కేవలం దేశంలో ప్రతిపక్ష పార్టీల గొంతులు నొక్కడానికి కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం ED,CBI లను వాడుకుంటుంది అనడానికి నిజామాబాద్ మాజీ ఎంపి ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ నిదర్శనమని అన్నారు. అదాని,సుజన చౌదరి,సీఎం రమేష్, హిమంత బిశ్వాస్ లకు సబంధించిన CBI,ED రైడ్స్ చేసినా కేసులు ఏమయ్యాయని ప్రశ్నించారు బిజెపిలో చేరితే కోర్టుకు సంబంధం లేకుండా అన్ని కేసులు మాఫీ అయినట్టేనా అని విమర్శించారు.అలాగే దేశంలో ఆర్థిక నేరగాళ్లను బీజేపీ పెంచి పోషించింది అని విజయ్ మాల్యా వివిధ బ్యాంక్ లలో 9000 కోట్ల రూపాయలు మోసం చేసి దేశం నుండి పారిపోయి విదేశాల్లో జల్సా జీవితాన్ని అనుభవిస్తున్నది బిజెపి అండతోని కాదా అని ప్రశ్నించారు. ఆయనకుకోర్టు ధిక్కరణ కేసులో కోర్టు నాలుగు నెలలు జైలు శిక్ష వేస్తే ఒక్కరోజు కూడా జైలులో లేడనీ గుర్తు చేశాడు. అలాగే ఐపీఎల్ స్కాం లో నిందితుడు లలిత్ మోడీ,వివిధ బ్యాంక్ లల్లో 14వేల కోట్ల రూపాయలు టోకరా వేసిన నీరవ్ మోడీలు బ్రిటన్ పారిపోయిన ఆర్థిక నేరగాళ్లను మోడీ ప్రభుత్వం కట్టడి చేయలేదు విమర్శించారు.ఆర్థిక నేరగాళ్లు మాత్రమే కాకుండా ప్రస్తుత పార్లమెంట్ లో ఉన్న మన పార్లమెంట్ సభ్యులు 40% మంది అనగా దాదాపు 306 మంది సభ్యులపై క్రిమినల్ కేసులు ఉన్నాయని వాళ్ళలో 194 మంది మీద చాలా సీరియస్ కేసులు ఉన్నాయని వాళ్ళని ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు..ఈ మధ్య మోడీ పరివర్ సభ్యుడైన బ్రిష్ భూషణ్ శరణ్ సింగ్ మీడియా సాక్షిగా నేను ఒకరిని హత్య చేసిన అని చెప్పిన కూడా ఆయనకు శిక్ష లేదు,మెడల్స్ తో దేశానికి పేరు తీసుకు వచ్చిన మహిళ రేజ్లర్స్ బ్రిష్ భూషణ్ మమ్మలని వేధిస్తున్నారు అని చెప్పి నిరసనలు చేపట్టిన ఇప్పటి వరకు ఆయన కేసు నమోదు కాలేదు ఏ శిక్ష వేయలేదు. ఇలాంటి ఆర్థిక నేరగాళ్లను,రాజకీయ నేరగల్లని ఎందరినో పెంచి పోషిస్తున్న మోడీ ప్రభుత్వం పూర్తిగా నిరాధారమైన ఆరోపణలతో నిందలు వేసి కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.బేషరతుగా కవితను విడుదల చేయాలని ఇలాంటి పరిణామాలు ప్రజాస్వామ్యం కు మంచిది కాదని,దేశ ప్రజలకు వ్యవస్థల మీద చట్టాల మీద నమ్మకం పోతుంది అని అన్నారు.

## వరంగల్ పశ్చిమలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్న ప్రజలు

**-బిఆర్ఎస్ బిజేపి పార్టీల పై అసహనంతో పార్టీల నుండి భారిగా చేరికలు.**

**-ఎం.ఎల్.ఏ. వినయ్ భాస్కర్ పై అసహనం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు**

**-బలం పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీ.. నాయిని**

మార్చి 16 ప్రజాకలం ప్రతినిది (వరంగల్/వర్ధన్నపేట) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేఖ విధానాల పట్ల విసుగెత్తి కాంగ్రెస్ పార్టీ లో చేరారు అని బడుగు బలహీన వర్గాల, పేదల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీ ధ్వారా నే సాధ్యం అని అన్నారు. శనివారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ఈ రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లో తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో, మాజీ ఎమ్మెల్సీ మరియు వరంగల్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి భాస్కర్ మరియు వరంగల్ పశ్చిమ కార్పొరేటర్లు 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలిగంటి రాములు 54వ డివిజన్ కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ సందర్బంగా రేవంత్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ముఖ్యమంత్రి శ్రీఎనుముల రేవంత్ రెడ్డి ని కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి. 10వ డివిజన్ కార్పొరేటర్ తోటబివెంకన్న 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమన్ గారు, 31వ డివిజన్ కార్పొరేటర్ మామిళ్ళ రాజు.అజిజ్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తాటిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, అబుబాకర్, మర్రి జనార్దన్ పటేల్ , బొజ్జ సమ్మయ్య, నలుబోలా సతీష్, డాక్టర్ శ్రావణ్ కుమార్, యుగేందర్, రత్నాకర్, గాండ్ల స్రవంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సైనికులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## సరికొండ అప్పలరాజును కలిసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి



తల్లాడ మార్చి 16 (ప్రజాకలం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ నాయకులు, తల్లాడ మట్టమ్మ హెూటల్ నిర్వాహకులు సరికొండ అప్పలరాజును ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి శనివారం కలిశారు. తల్లాడలోని హెూటల్లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నికల కోడు అమలైనందువల్ల కలిసినట్లు తెలిపారు. గతంలో కూడా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే స్వర్గీయ సరికొండ వీరంరాజుని కలిశానని, ప్రస్తుత ఇప్పుడు మరలా ఆయన కుమారుడు అప్పలరాజును కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు గోపాల్ ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుడికి ఆర్థిక సహాయం అందజేసిన ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్



వనపర్తి జిల్లా ప్రతినిధి/ మార్చి 16 / ప్రజా కలం న్యూస్: వనపర్తి మండల పరిధిలోని కాశీంనగర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు బండారి చిన్న రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన యువకుడు రేవల్లి రాములు ఈ సమాచారాన్ని వనపర్తి యువ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా గ్రామానికి వెళ్లి చిన్న రాములు మృతదేహానికి నివాళులర్పించి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. రాములు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు సదుర్ల వినోద్ కుమార్, రేవల్లి రాములు, సాయి కిరణ్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి/ మార్చి 16 / ప్రజా కలం న్యూస్ : గద్వాల పట్టణ కేంద్రంలోని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ పెళ్లి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజీవ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా ప్రతినిది /గోపాల్పేట /మార్చి 16/ ప్రజా కలం న్యూస్ : వనపర్తి నియోజకవర్గం గోపాల్పేట మండల కేంద్రానికి చెందిన శివశంకర్ కరెంట్ షాక్ కు గురై ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకున్నారు. ఇందుకు సంబంధించి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో సి ఎమ్ ఆర్ ఎఫ్ మంజూరికి దరఖాస్తు చేసుకోగారూ 60 వేలు మంజూరయ్యాయి.మంజూరైన చెక్కును శనివారం ఎమ్మెల్యే వనపర్తి లోని తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు.గత ప్రభుత్వ పాలనలో సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కుల మంజూరికి సంవత్సరాల తరబడి ఎదురుచూసే వాళ్ళమని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లోనే తమకు చెక్కులను మంజూరు చేసిందని లబ్ధిదారుడు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు సత్యశీలరెడ్డి, శివన్న, చంద్రశేఖర్,మల్లేష్, నాగ శేషు, వెంకటయ్య, వెంకట్రాములు, భాస్కర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమ జ్ఞాపికను అందించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ

వనపర్తి జిల్లా ప్రతినిధి / నాగర్ కర్నూల్ / మార్చి 16/ ప్రజా కలం న్యూస్ : శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నిర్వహించిన విజయ సంకల్ప సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్వనాయకుడు, భారత



ప్రధానమంత్రి .నరేంద్ర మోడీ కి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి డీకే అరుణ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార్ బంగారు శృతి తో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమతో కూడిన జ్ఞాపికను బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ తో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ సభకు చాలా పెద్ద ఎత్తున జన సమీకరణ చేశారని పోలింగ్ తేదీ వరకు ఇలాగే గట్టిగా కష్టపడి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడిగా పోతుగంటి భరత్ ప్రసాద్ ను పార్లమెంటుకు పంపించాలని. నాగర్ కర్నూల్ భవిష్యత్తును నేను చూసుకుంటానని పేర్కొనడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి వారణాసి కల్పన కూడా పాల్గొనడం జరిగింది.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించినందుకు సీఎం, డిప్యూటీ సీఎంల

# చిత్రపటాలకు పూలాభిషేకం

### మల్లు భట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్యులు



మధిర మార్చి 16( ప్రజాకలం ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలో కార్పొరేషన్లు ఏర్పరచడంపై అన్ని కులాలవారు హర్షం వ్యక్తం చేశారు.ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ను ప్రకటించిన సందర్భంగా ఈరోజు మధిర ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి,మరియు డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్కచిత్రపటాలకుప్రముఖ వ్యాపారవేత్తలు రంగావెంకటేశ్వర్లు, కోన జనార్ధన్ లు పూలాభిషేకం చేస్తూప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్పొరేషన్లు ఏర్పడడం వలన ఆర్యవైశ్యుల కులాలకు చెందిన వెనుకబడిన విద్యార్థులకు యువకులకు మహిళలకు పెద్ద ఎత్తున లాభం చేకూరుతున్నట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రంగా అప్పారావు, మిరియాల వెంకటరమణగుప్తా,మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, నాళ్ల శ్రీనివాసరావు,రంగా శ్రీనివాస్ ,వేముల తిరుపతి రావు, పల్లపోతుల ప్రసాద్, వనమా కిరణ్, కురివెళ్ల కృష్ణ, ఈరుకుల్ల సురేష్, కోన నరసింహారావు,సందీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవం...



వైరా మార్చి 16 (ప్రజాకలం న్యూస్) స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ సభకు విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో వైరా ప్రాంతంలో డిగ్రీ కళాశాలను నిర్వహిస్తున్నామని, నైతిక విలువలతో కూడిన ఉన్నత విద్యను అందిస్తున్నామని, గత సంవత్సరం ఐసెట్ ఫలితాలలో సిద్ధార్థ డిగ్రీ కళాశాలకు చెందిన మంచి కంటి ధనుష రాష్ట్రస్థాయి ర్యాంకు (94.98/100) సాధించిందని అదే రకంగా అనేకమంది విద్యార్థులు వివిధ యూనివర్సిటీలలో మంచిర్యాంకు సాధించి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. రాబోయే పోటీ పరీక్షల్లో బాగా ప్రిపేర్ అయ్యి ఉన్నత మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు, లింగారావు, మజీద్, వేణు, రాము, చైతన్య, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు.. సమీక్షలు.. కసరత్తులు



కరీంనగర్ : లోక్సభ ఎన్నికల దిశగా ప్రధాన పార్టీలు సమాయత్తమవుతున్నాయి. హైదరాబాద్లోని గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయాలనుకునే వారంతా దరఖాస్తులు సమర్పించగా.. భాజపా నాయకులు కూడా రాష్ట్ర రాజధానిలోని పార్టీ కార్యాలయంలో అన్ని జిల్లాల పదాధికారులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన భారాస పార్టీ కూడా కరీంనగర్ లోక్సభ స్థానంలో అనుసరించాల్సిన విధానాలపై హైదరాబాద్లోని పార్టీ కార్యాలయంలో ఇక్కడి ముఖ్య నేతలతో మాట్లాడుతూ కసరత్తుని షురూ చేసింది.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు పలువురు ఆశావహులు గాంధీభవన్ మెట్లు ఎక్కుతున్నారు. ఇప్పటికే ఆయా స్థానాలకు పోటీ చేయాలనుకున్న వారి వివరాలను డీసీసీ అధ్యక్షులు గతనెల 30 నాటికి పంపించారు. ఇలా కరీంనగర్ కోసం 2, పెద్దపల్లి కోసం 11 పేర్లను సూచించారు. తరువాత పార్టీ ఇంకా ఎవరైనా అర్జీలను పెట్టుకోవాలని సూచించడంతో ఈ మూడు స్థానాల కోసం వరుస కడుతున్నారు. పెద్దపల్లి స్థానం కోసం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ కుమారుడు వంశీ టికెట్ను ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండగా ఇప్పటి వరకు మాజీ ఎంపీ సుగుణకుమారి, కరీంనగర్ స్థానం కోసం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు కుమారుడు రాజేందర్రావులు దరఖాస్తు చేసుకున్నారు. వీరితోపాటు పొల్సాని స్నేహారావు, రుద్ర సంతోష్, ఉప్పు రవీందర్, ఎన్ఆర్ఐ సింగిరెడ్డి సుమనా రెడ్డి అర్జీ పెట్టుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్రెడ్డిపోటీకి ఆసక్తి చూపించడం లేదని ప్రచారం జరిగినా అనూహ్యం గా ఆయన దరఖాస్తు చేసుకోవడం పార్టీ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఇక నిజామాబాద్ స్థానం నుంచి జగిత్యాలకు చెందిన ఎమ్మెల్సీ జీవన్రెడ్డి పోటీలో ఉంటారనే ప్రచారం జోరుగా సాగుతోంది. కరీంనగర్, కోరుట్ల అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసి ఓడిపోయిన సిట్టింగ్ ఎంపీలు బండి సంజయ్కుమార్, ధర్మపురి అర్వింద్లకే మరోసారి టికెట్లను ఇచ్చే దిశగా భాజపా అగ్రనేతలు ఆమోదం తెలిపినట్లు తెలిసింది. మరో నాలుగైదు రోజుల్లో వెలువడే తొలి జాబితాలోనే వీరిద్దరి పేర్లుంటాయని పార్టీ శ్రేణుల్లో ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఈ ఇద్దరు వారి స్థానాల్లో శక్తికేంద్రాల బాధ్యులతో ఇదివరకే సమావేశాల్ని ఏర్పాటు చేసుకున్నారు. కరీంనగర్లో ఇటీవల హెూం శాఖ మంత్రి అమిత్షా పర్యటన ఉన్నా ఆఖరి నిమిషంలో రద్దయింది. ఓ వైపు బండి సంజయ్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారాన్ని చేపడుతుండగా ఇదే సమయంలో కిసాన్మోర్చా జాతీయ నాయకుడు సుగుణాకర్రావు కూడా పోటీగా గోడ పత్రికలను వేయడం రాజకీయంగా చర్చకు తావిచ్చింది. భాజపా అభ్యర్థి ఎవరనేది ఇంకా అంతు చిక్కడం లేదు. గతంలో పోటీ చేసిన ఎస్.కుమార్ పేరు వినపడుతున్నప్పటికీ ఇప్పటి వరకైతే స్పష్టత లేదు.

# మెక్కిన సొమ్ము కక్కిస్తారా?

కరీంనగర్: గట్టుదుద్దెనపల్లి సొసైటీలో అక్రమాలపై క్రమంగా కదలిక కనిపిస్తోంది. గతంలో ఇక్కడి ప్రాథమిక సహకార పరపతి సంఘంలో నిధుల గోల్మాల్ వ్యవహారం రచ్చకెక్కిన సంగతి తెలిసిందే. గత పాలకవర్గాలతోపాటు పలువురు సిబ్బంది కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారని జిల్లాధికారులు గుర్తించారు. పలుమార్లు జరిపిన విచారణల్లో వాస్తవాల నిగ్గు తేల్చారు. బాధ్యులుగా దాదాపు 35 మందిని గుర్తించారు. వీరందరికి గతంలోనే సర్ఛార్జీలను అందించారు. కొందరు తమకు సంబంధంలేదనే పంథాలో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మరో వైపు సహకార శాఖ అధికారులు మాత్రం చేజారిన డబ్బులను ఎలాగైనా ప్రభుత్వ ఖజానాకు తిరిగి రాబట్టేందుకు వారి వంతు ప్రయత్నాలు చేస్తు న్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించని మిగతా బాధ్యులకు ఇటీవల వారి ఆస్తులను జప్తు చేసేందుకు జిల్లాధికారులు తాఖీదులు ఇచ్చారు. మొత్తంగా రూ.60 లక్షల విలువ చేసే వారి ఆస్తులను స్వాధీనం చేసుకునే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ వ్యవహారంపై అందరిలో ఆసక్తి నెలకొంది. గడిచిన రెండున్నరేళ్లుగా ఈ సహకార సంఘంలో అక్రమాల కథ ఎటూ తేలడం లేదు. రైతుల ప్రయోజనాన్ని ఆకాంక్షించి ఏర్పాటైన సంఘంలో ఇలా అవినీతి రాజ్యమేలడం, ఇష్టానుసారంగా ప్రజల పైసలు పరులవశమవడం ఆందోళన కలిగించింది. దాదాపు మూడేళ్ల కిందట మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి సహకార పరపతి సంఘంలో ఆడిట్ జరిపినప్పుడు అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. సహకార శాఖ అధికారులు విచారణలు జరిపారు. అక్కడి రైతుల ధాన్యం సహా పెట్రోల్బ ంక్ వ్యవహారాల్లో ఇష్టానుసారంగా చేతివాటాలను చూపించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఏర్వసాయి యాదవ్

వనపర్తి జిల్లా ప్రతినిధి/ మార్చి 16 / ప్రజా కలం న్యూస్ :అనారోగ్యంతో వ్యక్తి మృతి ఆర్థిక సహాయం అందజేసిన వనపర్తి జిల్లా యువనాయకుడు ఎర్వ సాయి



ప్రసాద్ యాదవ్ వనపర్తి మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామానికి చెందిన వారాల బుచ్చన్న వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. అతడు గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున ఆసుపత్రి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి నవభారత్ గ్రామ యువకులు కృష్ణకుమార్, భరత్, శివ, నితిన్, సూర్య, రాజేష్,రవి, సురేష్, వంశి,బుచ్చిరెడ్డి వనపర్తి యువ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా శనివారం బుచ్చన్న మృతదేహానికి నివాళులర్పించి 5000 ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటారని భరోసానిచ్చారు.

## జాతీయ మెగా లోకదాలత్ లో 1045 కేసులు పరిష్కారం



మధిర మార్చి 16 ( ప్రజా కలం ప్రతినిధి) మధిర కోర్ట్ లో మధిర కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శ్రీ టీ కార్తీక రెడ్డి గారి అధ్యక్షతన రెండు లోకదాలత్ బెంచ్ లు ఏర్పాటు చేసి కేసులు పరిష్కరించారు .ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 81 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా 144100 జరిమానా విధించారు. 2 సివిల్ కేసులు రాజీ అయ్యాయి. అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 129 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా 1,20,000 జరిమానా విధించారు. 6సివిల్ కేసులు పరిష్కారం అయ్యాయి .అదేవిధంగా ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శ్రీ ఎం అబ్రహం గారి నేతృత్వంలో జరిగిన లోకదాలత్ బెంచ్ లో 527 కేసులు పరిష్కారం కాగా 55350 రూపాయలు జరిమానా విధించారు . ఈ సందర్భంగా జరిగిన న్యాయ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి శ్రీ టీ కార్తీక రెడ్డి మాట్లాడుతూ యువత మద్యానికి మత్తుపదార్థాలకి బానిసలు కాకూడదని అదేవిధంగా మద్యం సేవించి వాహనాన్ని నడిపినట్లైతే తీవ్ర చర్యలుగా కోర్టు భావిస్తూందని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఏపీపీలు నాగలక్ష్మి ,భద్రయ్య ,న్యాయవాదులు పోలీసులు ,బ్యాంక్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో ఘనంగా నిర్వహించిన పొట్టి శ్రీరాములు జయంతి

మధిర మార్చి 16( ప్రజా కలం ప్రతినిధి) శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో ఈ రోజున పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య



కళ్యాణ మండపం అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలతో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర గురించి తెలిపినారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నాళ్ల శ్రీనివాస రావు, కళ్యాణ మండప ఉపాధ్యక్షుడు పబ్బతి జగదీష్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధికార ప్రతినిధి కుంచం కృష్ణారావు, కెరటం న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ పల్లపోతు ప్రసాదరావు, ఆర్యవైశ్య కళ్యాణ మండప కమిటీ సభ్యుడు పబ్బతి మల్లికార్జున రావు, నరసింహారావు, ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు.

## బోయినపల్లి స్పోర్ట్స్ కి ఓం గాయత్రి విద్యార్థులు ఎంపిక

### అభినందించిన ప్రిన్సిపాల్ రాజేష్

ఏన్కూరు, మార్చి 16 (ప్రజా కలం న్యూస్): ఏన్కూర్ మండలంలోని తిమ్మారావుపేట ఓంఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థులు సెంట్రల్ సైనిక్ స్కూల్, గిరిజన స్పోర్ట్స్ స్కూల్స్ లలో ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ దాసరి రమేష్ తెలిపారు. మార్చి 5వ తేదీన ఉసిరికాయలపల్లిలో జరిగిన జోనల్ స్థాయి ఎంపికలలో ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థులు ఇద్దరు బానోత్ దీపక్ మని, అజ్మీర సోనాక్షిలు ఈ నెల 19న హైదరాబాద్ లో జరగబోయే వాటర్ స్పోర్ట్స్ స్కూల్, బోయినపల్లి ఎంపిక అయ్యారని 5 గురు విద్యార్థులు సోనాక్షి, దీపక్ మని, మాలోత్ శశి, సహస్ర నందు సాత్విక్ లు, ఈ నెల 26 వ తేదీన కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపిక అయ్యారని తెలిపారు. అదేవిధంగా కోరుకొండ సైనిక్ స్కూల్ లో ప్రవేశాల కై విజయవాడలో జరిగిన రాత పరీక్షలో 8 మంది విద్యార్థులు అర్హత సాధించి తదుపరి కౌన్సిలింగ్, మెడికల్ పరీక్షకు హాజరు అవుతారని తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను సన్మానించి తదుపరి జరగబోయే పరీక్షలలో మంచి మార్కులతో సీట్లు సాధించాలని ప్రిన్సిపాల్ దాసరి రమేష్, కరెస్పాండంట్ రామకృష్ణ విద్యార్థులకు తెలిపారు.



## తెలంగాణ కలలను బీఆర్ఎస్, కాంగ్రెస్

# చిదిమేశాయి

మొదటి పేజీ తరువాయి...

అవినీతిపరులను ఏ ఒక్కరినీ వదలబోమని, వారి భరతం పట్టి ప్రజాధనాన్ని కక్కిస్తామని ప్రకటించారు. అందుకు తెలంగాణ ప్రజల సహకారం కావాలన్నారు. శనివారం నాగర్ కర్నూల్‌లో బీజేపీ నిర్వహించిన విజయ సంకల్ప సభలో మోదీ పాల్గొని మాట్లాడారు. "గత పదేళ్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్యలో తెలంగాణ నలిగిపోయింది. రెండు పార్టీలు రాష్ట్ర ప్రజలు కన్న కలలను కూల్చాయి. గత పదేళ్లు రాష్ట్రాన్ని బీఆర్ఎస్ లూటీ చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ సిద్ధమవుతోంది.

రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు ఐదేళ్లు చాలు. మేము కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే ఇక్కడ కాంగ్రెసను ఇష్టారాజ్యంగా వ్యవహరించనివ్వం" అని ప్రధాని మోదీ అన్నారు. దేశానికి తెలంగాణను 'గేట్‌వే ఆఫ్ సౌత్'గా చెబుతారని పేర్కొన్నారు. "గత పదేళ్లలో రాష్ట్రానికి సహకరించాం. మీకు సేవ చేయాలంటే ఇక్కడ బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి. మీ ఆశయాలను నెరవేర్చేందుకు నేను రాత్రింబవళ్లు కష్టపడతాను" అని మోదీ చెప్పారు.

**లూటీ తప్ప కాంగ్రెస్ ఏమీ చేయదు..**

ఏడు దశాబ్దాల్లో కాంగ్రెస్ లూటీ తప్ప దేశానికి ఏమీ చేయలేదని, తెలంగాణను కూడా అభివృద్ధి చేయదని మోదీ అన్నారు. గతంలో గరీబీ హఠావో అని కాంగ్రెస్ నినాదం ఇస్తే.. పేదరికం తగ్గిందా? అని ప్రశ్నించారు. పదేళ్ల క్రితం బీజేపీ ప్రభుత్వం రావడంతో పేదలకు బ్యాంకు ఖాతాలు వచ్చాయని, మరుగుదొడ్లు, తాగునీరు, ఇళ్లు, వ్యాక్సినేషన్ వచ్చిందని తెలిపారు. తొలిసారి అనేక గ్రామాలు విద్యుత్తును చూశాయని, 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటికి వచ్చారని, ఇలాంటి మార్పు తెలంగాణలోనూ రావాలని అన్నారు. "మీ ఓట్లతో కుటుంబం కోసం బ్యాంకు బ్యాలెన్స్ పెంచుకోను. 140 కోట్ల మంది ప్రజలే నా కుటుంబం. ఒక్కరోజు కూడా నేను నా కోసం ఉపయోగించుకోలేదు. దేశ ప్రజల కోసమే కష్టపడుతున్నాను. మోదీ చెప్పాడంటే చేసి చూపిస్తాడు. ఆర్టికల్ 370ని రద్దు చేస్తామని, అయోధ్యలో రామమందిరం నిర్మిస్తామని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పాం. చేసి చూపించాం. ఇది మోదీ గ్యారంటీ" అని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణలో పేదల కోసం కోటి మందికి బ్యాంకు ఖాతాలు తెరిచామని, ఏడాదికి రూ.20 నామమాత్ర ప్రీమియంతో కోటి మందికి బీమా కల్పించామని చెప్పారు. 67 లక్షల మంది చిరుద్యోగులకు ముద్రా రుణాలు అందించామని, 80 లక్షల మందికి ఆయుష్మాన్ భారత్ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మాదిగ కులస్తుల అభివృద్ధి కోసం ప్రణాళిక రచిస్తున్నామన్నారు.

**దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించారు..**

గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో ఎక్కువ లబ్ధి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, మహిళలకు చేకూరిందని ప్రధాని తెలిపారు. ఈ పథకాలను ఎక్కువగా కాంగ్రెస్, బీఆర్ఎస్ లాంటి అవినీతి, కుటుంబ పార్టీలు వ్యతిరేకించాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను రెండు పార్టీలూ అవమానించాయని ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను ఓడించేందుకు, ఎస్టీ సామాజికవర్గానికి చెందిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ఓడించేందుకు ప్రయత్నించారని మోదీ ధ్వజమెత్తారు. దేశానికి కొత్త రాజ్యాంగం అవసరముందని కేసీఆర్ చెప్పడం అంబేద్కర్‌ను అవమానించడం కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణకు దళితుడిని తొలి ముఖ్యమంత్రిని చేస్తామన్న కేసీఆర్ హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. దళితబంధు పథకంతో దళితులను మోసం చేశారని, వారి కళ్లలో దుమ్ము కొట్టేందుకే ఈ పథకం తెచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా దళితుల పట్ల వివక్ష అలాగే కొనసాగుతోందని విమర్శించారు. ఇటీవలే రాష్ట్రంలోని ఓ ఆలయంలో ఉన్నత వర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలను పైన కూర్చోబెట్టి.. దళితుడైన ఉప ముఖ్యమంత్రిని కింద కూర్చోబెట్టి అవమానించారని మండిపడ్డారు.

బీఆర్ఎసపై ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహం ఉందని, అందుకే గత ఎన్నికల్లో వారికి ఈ దుస్థితి పట్టిందని అన్నారు. ప్రజల అభిమానం చూస్తుంటే రాష్ట్రంలో బీజేపీకి రెండంకెల సంఖ్యలో ఎంపీ స్థానాలు, కేంద్రంలో మూడోసారి మోదీ సర్కార్ రావడం ఖాయం అనిపిస్తోందన్నారు. బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం తెలంగాణను సర్వనాశనం చేసిందే కాకుండా బీరు, బ్రాండీ వ్యాపారంతో పక్క రాష్ట్రాల్లో కూడా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. గ్యారెంటీల పేరుతో గారడీ చేసిన కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను వంచించిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహబూబ్‌నగర్ అభ్యర్థి డీకే అరుణ, ఎంపీ పోతుగంటి రాములు, నాగర్‌కర్నూల్, నల్లగొండ బీజేపీ అభ్యర్థులు భరత్‌ప్రసాద్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, ఈ సభ ఊహించిన దాని కంటే ఎక్కువగా విజయవంతమైంది. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్లగొండ లోక్‌సభ స్థానాలకు సంబంధించి ఈ సభ నిర్వహించారు. హాజరైన వారిలో 20 నుంచి 30 ఏళ్ల వయసున్న యువకులు అధికంగా ఉండటం, మోదీ ప్రసంగం పట్ల వారు స్పందించిన తీరుతో ప్రధాని సంతోషం వ్యక్తం చేశారు.

## వనపర్తి లో ఎమ్మెల్సీ కవిత

# అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

- ప్రధానమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



వనపర్తి ప్రతినిధి / మార్చి 16/ ప్రజా కలం న్యూస్ : ఢిల్లీ అక్రమ మద్యం కేసులో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కుమార్తె బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమ అరెస్టు నిరసిస్తూ శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో భారత రాష్ట్ర సమితి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపుమేరకు భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు ధర్నా రాస్తారోకో నిర్వహించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అక్రమంగా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితపై తప్పుడు కేసులు అరెస్టు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు, కేంద్రంలోని బిజెపి కాంగ్రెస్ పార్టీలు భారత రాష్ట్ర సమితి నాయకులను టార్గెట్ చేస్తూ తప్పుడు కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు, మధ్యమం కేసులో ఎలాంటి సంబంధం లేని ఎమ్మెల్సీ కవితను కక్ష సాధింపు చర్యగా బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని రాజకీయ లబ్ధి కోసం టిఆర్ఎస్ పార్టీపై కక్ష సాధింపు ధోరణికి పాల్పడుతుందని ఆరోపించారు, ప్రయత్నించిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రయత్నాన్ని పోలీసులు భగ్నం చేశారు, ముందుగానే దిష్టిబొమ్మను తయారు చేసుకుని రాజీవ్ చౌరస్తాలో దగ్ధం చేయడానికి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ నాయకుల నుంచి వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న దిష్టిబొమ్మను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు, దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి అనుమతి లేదని ఎస్సై తేల్చి చెప్పడంతో కొంతసేపు సద్దుమణిగిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు రహస్యంగా పోలీసులకు కనిపించకుండా చివరి నిమిషంలో మరో దిష్టిబొమ్మను తయారు చేసుకుని పోలీసుల కన్నుగప్పి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు, , ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం పరంజ్యోతి, ఉంగ్లం తిరుమల్ , రైతుబంధు అధ్యక్షులు దేవర్ల నరసింహ,రాము, సాయిలీల,రవి, సిరివాటిసురేష్, శంకర్, నందిమల్ల శ్యామ్, కార్యకర్తలు పాల్గొన్నారు,

# చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం

- రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటన - అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పాలేరు మార్చి 16(ప్రజా కలం న్యూస్)

నేలకొండపల్లి చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం చెన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. చెరువుమదారం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన , కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పైనంపల్లిలో ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే ఐదు గ్యారెంటీ లను అమలు చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక మరో హామీని కూడా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లోఎంపీపీ వజ్జ రమ్య, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కుక్కల హనుమంతరావు, మామిడి వెంకన్న, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవింద రావు, అరేకట్ల గురవయ్య, ఈపూరి శ్రీనివాస రెడ్డి, రాము, బట్ట పోతుల కిరణ్, పుల్లయ్య, సైదులు, వెంకటేశ్వరరావు, అంజని, నాగరాజు, రమేష్, కట్టేకొల సుధాకర్, మైసా శంకర్, బొడ్డు బొందయ్య, మదార్, శ్రీను, రామారావు, సుభాని తదితరులు ఉన్నారు.





# ప్రతీ గడపకు గ్యారెంటీ



మొదటి పేజీ తరువాయి...

వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మరి కొద్ది గంటల్లో పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్నారు.

వేసవికాలంలో నే శంకుస్థాపన చేసిన అన్ని రోడ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, తాను కూడా గెలిచి పాలేరు నియోజకవర్గ ప్రజలు కోరుకున్న విధంగా గృహ నిర్మాణ శాఖ మంత్రిని అయ్యానని పేర్కొన్నా రు. మొన్ననే భద్రాచలం వేదికగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సీఎం చేతుల మీదుగా ప్రారం భించుకోవడం జరిగిందని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టిచ్చారని గుర్తు చేశారు. గడిచిన ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో లాభం పొందాలని కేంద్రంలో అధికారం లో ఉ న్న ప్రభుత్వం,మొన్నటి వరకు అధికారం లో ఉన్న ప్రభుత్వం డ్రామాలడుతున్నాయని ఆరోపించారు. ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజల కోరికలు నెరవేర్చాడానికి ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, హఫీజుద్దీన్, మదాసు ఉపేందర్, బారి వీరభద్రమ్, చెన్నా మోహన్, జూకురి గోపాల్ రావు, బజ్జూరి వెంకట్ రెడ్డి, పెంద్ర అంజయ్య, మంకెన వాసు, సూర్య నారాయణ రెడ్డి, జొన్నలగడ్డ రవి, యడవల్లి రామి రెడ్డి, అంజి రెడ్డి, వెంకట రత్నం, సెత్రం, పోటు లెనిన్, జిల్లా , నియోజక వర్గ, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువ కవి దార శ్రీకాంత్ కు రాజమహేంద్రవరం

# రాజమండ్రిలో ఘనంగా సన్మానం



పాలేరు మార్చి 16(ప్రజా కలం న్యూస్) ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ మరియు కుసుమ ధర్మన్న కళా పీఠం సంయుక్తంగా ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ రాజమహేంద్రవరం సెమినార్ హాల్ లో మహాకవి కుసుమ ధర్మన్న 125వ జయంతోత్సవ వేడుకలు ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జరిగి జాతీయ తెలుగు సదస్సు, కవి సమ్మేళనం లో ఖమ్మం జిల్లాకు కూసుమంచి మండలానికి చెందిన యువ కవి దార శ్రీకాంత్ ,పాల్గొని కుసుమ ధర్మన్న జీవితం పై కవితాగానం చేయగా యూనివర్సిటీ జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అధితిగా యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ఆచార్య, పద్మరాజు, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి. జ్యోతిర్మయి, కుసుమ ధర్మన్న కళా పీఠం స్థాపకురాలు శ్రీమతి రాధా కుసుమ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రెక్టర్ ఆచార్య పి. వర ప్రసాద మూర్తి, మద్రాసు యూనివర్సిటీ తెలుగువిభాగం హెడ్ ఆచార్య వి. శంకర్, రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్, డా. తరపట్ల సత్యనారాయణ, తెలుగువిభాగపు హెడ్ డా. టి. వాసు , రెండు తెలుగు రాష్ట్రాల నుండి స్కాలర్స్, కవులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే మా ధ్యేయం

## -రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు : ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం ఆరు పథకాల్లో ఐదు పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వం ధ్యేయం అని ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు పథకాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా గోవింద రావుపేట మండలంలోని గ్రామాలలో పలు అభివృద్ధి పథకాలకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీలను ప్రభుత్వం వచ్చిన కేవలం 90 రోజుల వ్యవధిలోనే ఐదు పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, మహిళా సంఘం సభ్యులకు భీమా సౌకర్యం కల్పించడం జరిగిందని రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకొచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాల ని కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దేశంలో ఎన్నో సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు అందించడం జరిగిందని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలకపాత్ర పోషించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

## - ఎంఈఓ ఎం ప్రభాకర్



మధిర మార్చి 16( ప్రజా కలం ప్రతినిధి ) ఈనెల 18 నుంచి జరగబోయే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎం ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఈనెల 18 నుంచి వచ్చే ఏప్రిల్ 1వ తేదీ వరకు మండలంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 959 మంది రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, ఇందుకోసం 05 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1టివిఎం స్కూల్లో 200 మంది, 2.జిహెచ్ఎస్ సిపిఎస్ 190 మంది 3జడ్పీ జిహెచ్ఎస్ 160 మంది 4.జెడ్ పి ఎస్ ఎస్ హరిజనవాడ 143 పంది 5జిహెచ్ఎస్ సిరిపురం 266 మంది) విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు ఉంటారని తెలిపారు. అలాగే క్షేత్రస్థాయి పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులు పరీక్షా సమయాల్లో సంబంధిత పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాలు, మండల ప్రధాన కార్యాలయ సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి వసతితో పాటు 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పోలీసు బందోబస్తుతో పరీక్షలు పూర్తయ్యాక ప్రశ్నాపత్రాలను తరలించనున్నట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మందులతో వైద్య సదుపాయాలు ఉంచనున్నట్లు అలాగే అన్ని పరీక్షా కేంద్రాలకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు

# ఆటో ద్విచక్ర వాహనం ఢీ

## - క్షతగాత్రులది షేర్ పల్లి బందారం

## - ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి మార్చి 16.

ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం, ఆటో ఢీకొని ద్విచక్ర వాహనంపై వస్తున్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన



ముత్యంగారి నాగరాజు అతని భార్య ముత్యంగారి బాల లక్ష్మి వీరి కూతురు ముత్యంగారి వైష్ణవి ముగ్గురు ద్విచక్ర వాహనంపై గజ్వేల్ కి వెళ్తున్నారు. గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన మహమ్మద్ వాహత్ పాష ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. ప్రతిరోజులాగే గజ్వేల్ నుంచి దౌల్తాబాద్ వెళ్తున్నాడు. రాయపోల్ గ్రామ శివారుకు రాగానే ఎదురెదురుగా వస్తున్న ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముత్యంగారి నాగరాజు తీవ్రంగా గాయపడ్డాడు. కుడి కాలు, కుడి చేతి విరిగిపోయాయి. అతని భార్య బాల లక్ష్మి, కూతురు వైష్ణవి కూడా తీవ్ర గాయాల పాలయ్యారు. ఆటో డ్రైవర్ వాహత్ పాషాకు కూడా గాయాలు కాగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను 108 వాహనంలో హుటాహుటిన చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిగా తరలించారు.

# తెలంగాణ ఉద్యమ యోధుడిని గెలిపించుకుందాం

## – వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

కూకట్ పల్లి, మార్చి 16, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి లోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి




పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతు మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా ఈటెల రాజేందర్ ను ప్రకటించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. కార్యకర్త స్థాయి నుంచి ఇక్కడికి వచ్చిన ఘనత ఈటెల రాజేందర్ కే దక్కుతుందని అన్నారు. శనివారం రోజు ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడిన నుండి రెండు నెలల పాటు ప్రతి ఒక్కరు ఈటెల రాజేందర్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసారి మల్కాజిగిరి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాధవరం కాంతారావు, నాయినేని సూర్యప్రకాశ్ రావు, శ్రీకర్ రావు, రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలందించేందుకు

# సమష్టిగా కృషి చేయాలి

## -జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

జిడబ్ల్యూఎంసి: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా నగర ప్రజలకు సేవలందించేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, మంచినీటి సరఫరా, పట్టణ ప్రణాళిక తదితర విభాగాల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్లలో తాగునీటి సరఫరాకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నీరందని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా ట్యాంకుల ద్వారా నీరంధించాలన్నారు. లీకేజీలను ఎప్పటికప్పుడు అరికట్టడంతో పాటు నిత్యంక్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా పారిశుద్ధ నిర్వహణపై సమీక్షిస్తూ ప్రతిరోజు బల్దియా వ్యాప్తంగా పారిశుద్ధ్యం పక్కగా జరగాలని, ఇంటింటి నుండి స్వచ్ఛ ఆటోల ద్వారా తడి పొడి చెత్త సేకరణతో పాటు ట్రాన్స్ఫర్ స్టేషనులకు చెత్త తరలించేలా చూడాలన్నారు. పన్నుల సేకరణ పై సమీక్షిస్తూ పక్షం రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున పన్నుల సేకరణ పై ప్రత్యేక దృష్టి సారిస్తూ 100శాతం సేకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్తి పన్నుతో సమాంతరంగా నీటి, ట్రేడ్ లైసెన్స్ పన్నులు కూడా సేకరించాలన్నారు. త్వరలో విభాగాల వారీగా అధికారులతో కులంకషంగా సమీక్షిస్తానని నివేదికలతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ ఎస్ ఈ కృష్ణారావు, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్,ఉప కమిషనర్ రవీందర్,ఈ ఈలు శ్రీనివాస్, సంజయ్ కుమార్, డీసీపీ ప్రకాష్ రెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు గజ్వేల్ లో నిరసన ధర్నా





గజ్వేల్: 16 మార్చి
(ప్రజా కలం ప్రతినిధి )

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కు నిరసనగా గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి, అంబేద్కర్ విగ్రహం వినతి పత్రం సమర్పించి, ధర్నా నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తన ప్రాణాలను పులి నోట్లో పెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్షను తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించన కెసిఆర్ కుటుంబం పై కుట్రలు పన్నుతు ఈడీలు, ఏసీబీలు పోలీసు వారితో అక్రమంగా ప్రజాస్వామికంగా కేసులతో కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఒక్కటై కేసీఆర్ కుటుంబం పై కక్ష కట్టి కెసిఆర్ కుటుంబ సభ్యులను కవితను అక్రమంగా అరెస్టు చేసిన విధానాన్ని తీవ్రంగా ఖండించారన్నారు. తెలంగాణ సాధించిన కెసిఆర్ కుటుంబం పై బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ ఈడీలు సిబిఐ దాడులతో పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యంలో అప్ ప్రజాస్వామికమన్నారు, ఈ దాడులను బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం వర్గం బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎడారిగా ఉన్న తెలంగాణ నేలలను కాలేశ్వరం కొండపోచమ్మ మల్లన్న సాగర్ లాంటి ఎన్నో రకాల ప్రాజెక్టుల నిర్మాణం చేసి బీడు భూములుగా ఉన్న తెలంగాణను పచ్చని పంటలు తెలంగాణగా సిరుల తెలంగాణగా మార్చిన ఘనత కెసిఆర్ ది అన్నారు, తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి భారత దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రైతు బీమా, రైతు బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్టు, ఆసరా పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు %ఎ%రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరలు కల్పిస్తూ కొనుగోలు చేయడం గ్రామాలను పరిశుభ్ర గ్రామాలుగా ఆకువచ్చని గ్రామాలుగా మార్చడం పట్టణ ప్రగతి పల్లె ప్రగతి ద్వారా పట్టణాలు, పల్లెల యొక్క రూపురేఖలు మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు పైన గాని బిజెపి నాయకుల పైన గాని కక్షలు పెట్టుకోలేదన్నారు, కుట్రలు చేయలేదన్నారు తెలంగాణ రాష్ట్ర వాదులందరూ తెలంగాణ రాష్ట్రంలోని ఏ పార్టీ అయినా సరే తన బిడ్డలుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పరిగణించారన్నారు ఎక్కడ కూడా కుట్రలు చేయలేదన్నారు కేసులతో దాడులు చేయించలేదన్నారు, కానీ ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇద్దరు కలిసి కెసిఆర్ కుటుంబం పై కక్షలు కట్టి కుట్రపూరితంగా ఈడీలతో సిబిఐ లతో పోలీసులతో దాడులు చేయించడం చాలా దారుణం అన్నారు దీన్ని తెలంగాణ సమాజం సమర్థించదన్నారు ప్రజలు బిజెపి కాంగ్రెస్ విధానాలను గమనిస్తున్నారు. బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాల చూస్తా ఉంటే రాబోయే రోజులలో తెలంగాణ వాదాన్ని తెలంగాణ సాధించి పెట్టిన కెసిఆర్ కుటుంబాన్ని కేసులతో భయపెట్టించి వారి కుటుంబాన్ని లేకుండా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ బిజెపి నాయకులు కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని ఆలోచించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ నాయకులు ఒక భయానక వాతావరణన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో రైతు ఆత్మహత్యలు ఉండేవి అన్నారు, తెలంగాణ రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చిన నాయకుడు కేసీఆర్ అన్నారు సబ్బండవర్గాలకు కేసిఆర్ పెద్దపీట వేశారని గుర్తు చేశారు, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల ఆలోచనలను మలచడానికి, హామీలను తప్పుదోవ పట్టించడానికి, కేసీఆర్ కుటుంబం పై కుట్రలు పన్నుతు దాడులు చేస్తున్నారని తెలిపారు, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు, బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయన్నారు, అంబేద్కర్ గారి యొక్క రాజ్యాంగాన్ని దుర్విని పరిచే విధంగా కాంగ్రెస్ బిజెపి నాయకుల విధానాలు ఉన్నాయని తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వారిని అడ్డం పెట్టుకొని టిఆర్ఎస్ నాయకులపై టిఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెట్టి భయభ్రాంతులను గుర్తించేసి భయానక వాతావరణంలో తెలంగాణ రాష్ట్రంలో సృష్టిస్తున్నారన్నారు.

ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు, తెలంగాణ రాష్ట్ర సాధనంచడానికి ఎన్నో ఉద్యమాలు చేసే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్ కుటుంబానికి అండగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలను కోరారు, కెసిఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు, పార్లమెంట్ ఎలక్షన్ ఉన్నందున రాత్రికి రాత్రే కల్వకుంట్ల కవితని అరెస్టు చేయడం రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ బిజెపి నాయకులు తహతలాడుతున్నారని విమర్శించారు. కానీ ఇది అప్ప ప్రజాస్వామికమన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. తగిన సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం తెలంగాణ రాష్ట్ర ప్రజల నుండి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పిటిసి పంగ మల్లేశం, ఎంపీపీలు దాసరి అమరావతి, రాగల సుగుణ పాండు గౌడ్, దుర్గయ్య లతా రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లు ఆలేటి ఇంద్రసేనారెడ్డి , జేజేల వెంకటేశం గౌడ్, ఇర్రి రామకృష్ణారెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, నూనె కుమార్ యాదవ్, నవాజ్ మీరా, గజ్వేల్– మున్సిపల్ వైస్ చైర్మన్ జక్యుద్దీన్, యూత్ వింగ్ నాయకుడు జుబేర్ భాష, వర్గల్ మండల బి ఆర్ యస్ వర్గల్ మండల ఉపాధ్యక్షులు తుమ్మ గణేష్, సర్పంచులు చాట్లపల్లి సర్పంచ్ నరేష్ గుప్తా, ఎంపీటీసీలు పిఎసిఎస్ చైర్మన్లు ఆత్మ కమిటీ చైర్మన్లు, బత్తుల మమతా రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు

# కవిత అరెస్టు బిజెపి కుట్ర

## బిఆర్ఎస్ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, మార్చి 16, (ప్రజా కలం)**

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు బిజెపి కుట్రలో భాగమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మహేశ్వరం కేంద్రంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమం అన్నారు. ముందు సాక్షిగా పిలిచి,అనంతరం ఇటీవలే నిందితురాలుగా చేర్చి,ఎన్నికల నోటిఫికేషన్ కు ఒక రోజు ముందు అరెస్ట్ చేయటం రాజకీయ కుట్ర అన్నారు. ఇదే కేసు విషయంలో సుప్రీం కోర్టులో ఈ నెల 19 న వాయిదా ఉండగా హడావుడి అరెస్ట్ ఎందుకు చేశారన్నారు. అరెస్ట్ చేయవద్దని కోర్టు చెప్పిన నిబంధనలు పాటించలేదన్నారు. వేల కోట్లు దోచుకొని దేశం విడిచి పారిపోయిన వారిని వదిలిపెట్టి, కేసుతో ఎలాంటి సంభంధం లేకున్నా ఒక ఆడబిడ్డను మోడీ ప్రభుత్వం అరెస్ట్ చేసిందన్నారు కేసీఆర్ గారిని నేరుగా ఎదుర్కొనలేక మోడీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తుందన్నారు. అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు. న్యాయ వ్యవస్థ మీద మాకు ప్రగాఢ నమ్మకం ఉందన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని కేవలం రాజకీయ కోణంలో కేసు నమోదు చేశారన్నారు. నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్ లో 15 లక్షలు ఇస్తానని,ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మొత్తం 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా కొత్తవి ఇవ్వక పొగ,ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేటు పరం చేస్తూ ఉన్న ఉద్యోగాలు తీసేశారన్నారు. నల్లా చట్టాలు వ్యతిరేకించినందుకు, మోటర్లకు మీటర్లు గొంతులో ప్రాణము ఉన్నంత వరకు పెట్టబోనని కేసీఆర్ గారు చెప్పినందుకు కక్ష పెంచుకొని,నాడు కేంద్రం రాష్టానికీ ఒక రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని కవితగారిపై కేవలం ఫోన్ల సంభాషణ చూపెడుతూ అక్రమంగా కేసు పెట్టి అరెస్ట్ చేశారన్నారు. కవిత గారి వెంట బీఆర్ఎస్ కుటుంభం,తెలంగాణ ప్రజాలున్నారన్నారు. అందరూ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుని సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ నరసింహారెడ్డి, సురేందర్ రెడ్డి, కర్రోళ్ల చంద్రయ్య, అంబయ్య, చంద్రశేఖర్, రవి నాయక్,బడంగ్ పేట మున్సిపల్ అధ్యక్షుడు రాముడి రామిరెడ్డి, మీర్ పేట అధ్యక్షుడు కామేష్ రెడ్డి, కందుకూరు అధ్యక్షుడు జయేందర్, తుక్కుగూడ యూత్ అధ్యక్షుడు సామల రాజు , దిద్దల అశోక్ కుమార్, మహిళా నాయకురాలు శ్రీలత పార్టీ అధ్యక్షులు, కార్యవర్గాలు, నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మోడీ,కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి పూజలు చేసిన మండల ప్రజా ప్రతినిధులు నాయకులు



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక మార్చి 16:ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలో శనివారం నాడు బీటీ రోడ్డు నిర్మాణానికి పురుషోత్తపట్నం సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ నుండి ఎర్రబోరు గ్రామం వరకు జడ్పీటీసీ నిధుల నుండి 28 లక్షల వ్యయంతో 1.5 కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఎంపీటీసీ, సర్పంచులు, ఉప సర్పంచులు,. అనంతరం ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు గౌరవ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చొరవతో, జడ్పిటిసి గ్రాంట్ నిధుల నుండి ఈ రహదారిని నిర్మిచిడం జరుగుతుందన్నారు. ఎటపాక మండల మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు,గ్రామస్తులు ఎంతగానో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే ఈ బీటీ రోడ్డు ఆరు గ్రామాలకు ప్రధాన రహదారి కాబట్టి వారి చిరకాల కోరిక మేరకు ఆ రోడ్డు నిర్మాణం జరుగుతున్నందుకు ఆయా గ్రామాల ప్రజలు ఎంతగానో వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాకా కామేశ్వరి, ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచులు, గుండి సీతాలక్ష్మి, బుద్ధ ఆదినారాయణ, ఉపసర్పంచులు, తోట శశి కుమార్, సారెడ్డి శ్రీనివాసరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, ఎర్రగొల్ల నరసింహారావు,, కాకాని సురేష్, ముత్తి బోయిన రాము, మాజీ ఎంపీపీ ఉబ్బాసత్యం, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి, కురినాల వెంకట్, అడ్వకేట్ అవులూరి సత్యనారాయణ, రాసాల నరసయ్య, ఎలక్ట్రీషన్ రాము, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలుగ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఏర్గట్లలో ఇంటిపన్ను వసూలు కోసం ప్రత్యేక డ్రైవ్

ఏర్గట్ల:(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 16

బాల్కొండ నియోజకవర్గంలోని ఏర్గట్ల మండల కేంద్రంలో శనివారం రోజున ఇంటి పన్ను వసూళ్ళకై ఎంపీఓ శివచరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్



నిర్వహించడం జరిగినది.అందు లో భాగంగా 1,60,000 వేయిల రూపాయలు నగదు రూపేణ వసలు చేయడమైనదని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇక ముందు మాట్లాడుతూ ఇళ్ళు ఉన్న ప్రతి ఇంటియజమాని ఇంటి పన్ను తప్పకుండా చెల్లించి రషీదు పొందాలని అధికారులతో సహకరించాలని కోరారు.ఇట్టి పన్నుల ద్వారా వచ్చిన నిధులతో గ్రామంలో రోడ్లు, మురికి కాల్వల నిర్వహణ,తాగు నీటి సరఫరా పనులకు మరియు ఇతరాత్ర పనులకు ఇట్టి డబ్బు ఉపయోగపడుతుంది అని ఏర్గట్ల మండల ఎంపిఓ శివచరణ్ తెలియ జేయడమైనది.ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## కక్షపూరిత అరెస్టు సరికాదు

**- రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ**

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి మార్చి 16.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి టిఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టేందుకే, పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్నందున ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం దారుణమని రాయపోల్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు.



సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టులకు నిరసనగా ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రోడ్డుపైన కూర్చుని నినాదాలు చేస్తూ, రాస్తారోకోలు చేస్తూ ధర్నాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎమ్మెల్సీ కవితను కక్షపూరితంగా అరెస్టు చేయించడం జరిగిందని వారు అన్నారు. ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇప్ప దయాకర్, ఉప్పరి శ్యామ్, భాగన్నగారి రంగారెడ్డి, బబుల్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ మురళి గౌడ్, మాసంపల్లి రాజు, గల్వ జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ లో కురుమ కులాన్ని రేవంత్ ప్రభుత్వం కనుమరుగు చేయొద్దు: బింగి స్వామి కురుమ -కె ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు

గజ్వేల్ :16 మార్చి
( ప్రజా కలం ప్రతినిధి )

రెండు కులాలకు ఒకే కార్పొరేషన్ ఇచ్చి కురుమ కులానికి అన్యాయం చేయొద్దు. కురుమలు రాజకీయంగా చైతన్యం తక్కువ కాబట్టి అన్యాయం జరిగేది కురుమలకే. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులాల కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం మంచిదే -చిన్న సవరలు చేస్తే ఏ కులానికి నష్టం దొరకడానికి కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి కురుమ కోరారు. తెలంగాణ లో ప్రధాన జనాభా కలిగిన కురుములు ప్రత్యేక కార్పొరేషన్ కోసం అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న విషయం తెలిసిందే రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ ఓసి కులాలను గుర్తించి కులాల వారిగా



కార్పొరేషన్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు.

ఇందులో కురుమ యాదవ కార్పొరేషన్ ఒకటిగా పెట్టడంతో అధికంగా ఉన్న కురుమ కుల జనాభా నష్టపోవాల్సి వస్తుంది. బీసీ బి 11 కురుములు ఉంటే యాదవులు బీసీ డీ 33 లో ఉన్నారు. సాంప్రదాయంగాపరంగా రెండు వేరువేరు కులాలు వేరు వేరు జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు. గొర్రెల కాపరులుగా, గొంగడి నేత (చేనేత) ఒగ్గు బీర్ల కళాకారులుగా వివిధ రంగాల్లో కురుమలు ఉన్నారు. విద్య, రాజకీయం, ఆర్థికం అనేక రంగాల్లో అభివృద్ధి లో అట్టడుగులో ఉన్నారు. కులం అభివృద్ధి కోసం అభివృద్ధి కోసం కురుమ రిజర్వేషన్ పోరాట సమితి కురుమ కార్పోరేషన్ గతంలో ఎస్ ఎన్ టి గా అర్ధ సంచార జాతి లో ఉన్న కురుమలను ఎస్టీ రిజర్వేషన్ లో చేర్చి న్యాయం చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కురుమ యాదవ కార్పోరేషన్ ఇస్తే భారీగా నష్టపోయేది కురుమలు మాత్రమే దాన్ని గమనించి కురుమలకు ప్రత్యేకంగా కురుమ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# రాజీయే రాజమార్గము

## జాతీయ లోక్ అదాలత్ లో 1400 కేసులు పరిష్కారం



గజ్వేల్:16 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 1400 కేసులు పరిష్కారం జరిగినవని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమని, లోక్అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. లోక్ అదాలత్లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయసహాయం పొంది సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. క్షణికావేశంలో చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల చిన్న చిన్న కేసులు సులభంగా పరిష్కరించవచ్చని చెప్పారు. పోలీసు, రవాణా, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ అధికారులు సహకరించడం ద్వారా అనేక కేసులు సులభంగా పరిష్కారమవుతాయని చెప్పారు. లోక్ అదాలత్ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, అస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ సుధ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ, న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహ్మాచారి, యామిని కోర్టు సిబ్బంది పోలీసు సిబ్బంది, వివిద బ్యాంక్ సిబంది తదీతరులు పాల్గొన్నారు

## రచయిత విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఉత్తమ మహిళలకు పురస్కారాలు



గజ్వేల్:16 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి ) గజ్వేల్ లో ప్రముఖ రచయిత కవి రాయరం విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా శనివారం వివిధ రంగాల్లో ప్రముఖ పాత్ర వహించిన సుమారు ఆరుగురు మహిళలను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర మరువలేనిదని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సాధికారతే ముఖ్యం అని వివిధ రంగాల్లో సమాజ సేవలో తమ వంతు పాత్ర వహించిన సుమారు ఆరుగురు మహిళలకు అత్యున్నత పురస్కారాలు ప్రముఖ రచయిత రాయారపు విశ్వేశ్వరరావు వారి తల్లి కీర్తిశేషులు రాయారపు విజయలక్ష్మి పేరు మీద పురస్కారాలు అందజేయడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, మహిళ పురస్కార గ్రహీతలు జిడిఆర్ విద్యాసంస్థల అధినేత వల్లపు రెడ్డి విజయలక్ష్మి, డాక్టర్ వంటేరు జ్యోతి రెడ్డి, కుమారి అమరవాది మృణాళిని, గజ్వేల్ ఏఎస్ఐ తాళ్ళ భవాని, కుమారి కుక్కలకుంట శార్వాణి, ఉప్పోజి సంపూర్ణ, మరియు ఎమ్.రామచంద్రం, డాక్టర్ పద్మ జ్యోతి, ఆర్.వసంత లక్ష్మి, వంటేరు ఉమ, బండారు రామ్మోహన్ రావు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పురోహితులు చాడ నంద బాల శర్మ, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ, సెక్రటరీ సంజయ్ గుప్తా లయన్ విజయ్ భాస్కర్, నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు



## కవిత అరెస్టుకు మల్కాజిగిరి లో నిరసన

మల్కాజిగిరి మార్చి16 (ప్రజాకలం ప్రతినిధి) ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ మల్కాజిగిరి చౌరస్తాలో శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రస్థాయి నిరసనల పిలుపులో భాగంగా మల్కాజిగిరిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక బిజెపి పార్టీ లాజిక్కులు, జిమ్మిక్కులతో గెలిచేందుకు ఎలాంటి ప్రమేయం లేని కవితను అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోనే మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేశారని ఆ అక్కనుతో ఎలాంటి కేసులో సంబంధంలేని కవితను బదనాం చేసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ఎలాంటి ఆధారం లేకుండా ఒక మహిళ నాయకురాలను అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరుతు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్ లు శాంతి శ్రీనివాస్ రెడ్డి,మీనా ఉపేందర్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, మురుగేష్,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జేపీసీ వెంకన్న, బద్దం పరుశురాం రెడ్డి,అమీన్ ఉద్దీన్,ఉపేందర్ రెడ్డి,రాము యాదవ్, జీ.కే.హనుమంత్ రావు,ఖలీల్,మధుసుదన్ రెడ్డి,చిన్నా యాదవ్,ఢిల్లీ పరమేష్,డోలి రమేష్, శోభన్, మల్లేష్ గౌడ్,శివ కుమార్, ఇబ్రహీం,శ్రీరామ్ ఉపేందర్, నసీలం నతీష్,బాల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న చరవాణి రికవరీ చేసి అప్పగించిన ఎస్ఐ మహేష్

ఎల్లారెడ్డి మార్చ్ 16 ప్రజా కలం ప్రతినిధి : ఓ బాధితురాలు పోగొట్టుకున్న తన మొబైల్ ఫోన్ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి శనివారం ఆమెకు



అందజేసినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి మండల కేంద్రానికి చెందిన వడ్ల పద్మావతి అనే మహిళ తన ఒప్పో సిపిహెచ్ 2591 అనే మొబైల్ ఫోన్ ను ఎల్లారెడ్డి పట్టణంలో ఈ నెల 14వ తేదీన పోగొట్టుకున్నారు. అనంతరం ఆమె పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి మొబైల్ ఫోను శుక్రవారం కనుగొన్నామని తెలిపారు. అనంతరం బాధితురాలికి సమాచారం ఇచ్చి పోలీస్ స్టేషన్లో మొబైల్ ఫోన్ ను ఆమెకు అందజేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్ సంగమేశ్వర్ పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని రామభక్తిని చాటుకొండి

### మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్

గజ్వేల్: 16 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

శ్రీరామకోటి భక్త సమాజం వారు నిర్వహిస్తున్న కోటి తలంబ్రాల దీక్షలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని గోటి తలంబ్రాల ప్యాకెట్లను శనివారంనాడు అందజేసిన గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచల కల్యాణానికి మన గజ్వేల్ నుండి 150కిలోల గోటి తలంబ్రాలు తీసుకెళ్లడం మనందరి అదృష్టం అన్నారు. వేలాది భక్తులచే వొలిపించి



వారికి ఆ రాముని కరుణ కటాక్షాలు కలిగేలా చేస్తున్న సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు కృషి, పట్టుదల అభినందనీయమన్నారు. భద్రాచలం మనం వెళ్లలేక పోయిన మనం అందించిన తలంబ్రాలు ఆ రాముని పాదాలకు చేరడం మన పూర్వజన్మ పుణ్యఫలం అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుకు శ్రీను, స్వామి, భిక్షపతి, చారి, రాజిరెడ్డి, నర్సింలు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షునిగా వడ్లకొండ రవీందర్ గౌడ్

గజ్వేల్ నియోజకవర్గం :16 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం జప్తి నాచారం గ్రామానికి చెందిన వడ్లకొండ రవీందర్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం( ఐ ఎన్ టి యు సి) సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష పదవి స్వీకరించటం సంతోషంగా ఉందని రవీందర్ అన్నారు. కార్మిక కుటుంబం నుండి



వచ్చిన నన్ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల ఇప్పుడు నాకు కలిసి వచ్చిన అవకాశం అని అన్నారు. నాకు ఇంత గొప్ప అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ కి, పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, కొండా సురేఖ కి మరియు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (ఎస్సీ సెల్) కొండపాక విజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో కార్మికుల యొక్క పాత్ర అత్యంత క్రియాశీలకంగా ఉండబోతుందని రవీందర్ గౌడ్ అన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నంను సన్మానించిన టీజేఏస్ నేత డాక్టర్ నిజ్జన రమేష్

ఎల్లారెడ్డి మార్చి 16 ప్రజా కలం ప్రతినిధి : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ను శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టీజేఎస్ నేత డాక్టర్ నిజ్జన రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో



సన్మానించారు. రాష్ట్రంలో కుల సంఘాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. కుల సంఘాల కార్పొరేషన్ల ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట పలువురు టీజేఎస్ నాయకులు ఉన్నారు.

## వాటితో సరిపెట్టుకుంటున్న రొమాంటిక్ బ్యూటీ..!

డబ్ స్మాష్ చేస్తూ సోషల్ మీడియాలో సూపర్ పాపులర్ అయిన కెతిక శర్మ పూరీ జగన్నాథ్ దృష్టిలో పడింది. పూరీ తనయుడు ఆకాష్ పూరీ హీరోగా తెరకెక్కించిన రొమాంటిక్ సినిమాలో అమ్మడు టాలీవుడ్ తెరంగేట్రం చేసింది. ఆ సినిమాలో అమ్మడి గ్లామర్ కి ఆడియన్స్ ఫిదా అవ్వగా ఆ వెంటనే నాగ శౌర్య చేసిన లక్ష్య ఛాన్స్ అందుకుంది. ఆ సినిమా తర్వాత వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా ఛాన్స్ అందుకుంది. చేసిన సినిమాలేవి పెద్దగా వర్క్ అవుట్ కాలేదు. పవన్ కళ్యాణ్, సాయి తేజ్ కలిసి చేసిన బ్రో సినిమాలో కూడా తేజ్ లవర్ గా నటించింది కెతిక శర్మ. ఈ సినిమా వల్ల కూడా కెతికకు పెద్దగా లాభం చేకూరలేదు. టాలీవుడ్ లో నాలుగు సినిమాలు చేసినా సరే ఏ ఒక్క సినిమా కెతిక కెరీర్ కు హెల్ప్ అవ్వలేదు. కేవలం గ్లామర్ రోల్స్ కి తప్ప యాక్టింగ్ స్కోప్ ఉన్న పాత్రల్లో ఆమె కష్టమని మేకర్స్ భావిస్తున్నారు. అందుకే కెతికకు ఒక్కటంటే ఒక్క ఛాన్స్ రావట్లేదు. సినిమాల్లో ఎలాగు ఛాన్సులు రావట్లేదు కదా అని కెతిక శర్మ తన ఫోకస్ అంతా కూడా ఫోటో షూట్స్ మీద పెట్టింది. కెతిక శర్మ గ్లామర్ ఫోటో షూట్స్ ఆమెకు సోషల్ మీడియాలో మంచి పాపులారిటీ తెచ్చేలా చేస్తున్నాయి. రకరకాల ఫోజులతో కెతిక చేస్తున్న ఈ ఫోటో షూట్స్ అన్నీ కూడా సంథింగ్ స్పెషల్ అనిపించేలా ఉన్నాయి. ఆఫర్లు లేక కేవలం ఫోటో షూట్స్ తోనే సరిపెట్టుకోవాల్సి వస్తుందని కెతిక గురించి చెప్పుకుంటున్నారు. చేసిన నాలుగు సినిమాల్లో కెతిక గ్లామర్ పరంగా ఫుల్ మార్కులు కొట్టేసినా నటన పరంగా మాత్రం ఇంకా మెరుగు పడాల్సి ఉంది. ఈ సినిమాలో కచ్చితంగా కెతిక ఉండాల్సిందే అనేలా ఆమె టాలెంట్ చూపించలేదు. ఇక తనకు బలమైన గ్లామర్ షోలో మాత్రం ఏమాత్రం వెనక్కి తగ్గట్లేదు అమ్మడు. రోజుకొక ఫోటో షూట్ తో సోషల్ మీడియా ఫాలోవర్స్ కి ఐ ఫీస్ట్ అందిస్తుంది కెతిక శర్మ. ఈ ఫోటో షూట్స్ తప్ప సినిమా అవకాశాలు తెచ్చుకునే పరిస్థితి కనిపించట్లేదని చెప్పొచ్చు. మరి కెతిక కష్టపడి చేస్తున్న ఈ ఫోటో షూట్స్ వల్ల ఏమన్నా లాభం ఉందా లేదా అన్నది చూడాలి.






## ఇది అన్యాయం.. ట్రోలింగ్‌పై స్పందించిన అవంతిక వందనపు

టాలీవుడ్ చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ప్రస్తుతం హాలీవుడ్‌లో బిజీ అయ్యారు నటి అవంతిక వందనపు ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'మీన్ గర్ల్స్-ది మ్యూజికల్' పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. అయితే, ఈ సినిమా ప్రమోషన్స్ సమయంలో అవంతిక ఇచ్చిన ఇంటర్వ్యూలపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరిగింది. తాజాగా దీనిపై ఆమె స్పందించారు. 'నేను అమెరికాలో పుట్టి పెరిగాను. మేము స్కూల్లో అమెరికన్ ఇంగ్లిష్, ఇంట్లో ఇండియన్ ఇంగ్లిష్ మాట్లాడతాం. దీన్ని కోడ్ స్విచ్చింగ్ అంటారు. ఈ విషయం తెలియని చాలా మంది నన్ను ట్రోల్ చేశారు. ఇలా ఎందుకు మాట్లాడుతుంది అని కామెంట్స్ పెట్టారు. ఆ భాష నాకు సహజంగా వచ్చింది. నేను అన్ని ప్రాంతాల్లో తెలుగులో మాట్లాడలేను కదా. తెలుగు అమ్మాయి హాలీవుడ్‌లో విజయం సాధిస్తే ఆదరించాలి. అంతేకానీ మాట్లాడే విధానంపై ట్రోల్ చేయడం అన్యా యం. ఎంతోమంది ప్రజలు నన్ను చూసి గర్వపడుతున్నారని భావిస్తున్నా. నా కుటుంబ అభిప్రాయం మాత్రమే నాకు ముఖ్యం. అందుకే ట్రోల్స్‌ను పట్టించుకోను' అని అన్నారు. అమెరికాలోని కాలిఫో ర్నియాలో పెరిగిన అవంతిక 2014లో ఓ టీవీ ఛానల్ నిర్వహించిన డ్యాన్స్ కార్యక్రమంలో రెండో విజేతగా నిలిచారు. దీంతో ఆమెకు 'బ్రహ్మోత్సవం'లో అవకాశం వచ్చింది. ఆ తర్వాత 'ప్రేమమ్', 'రారండోయ్ వేడుక చూద్దాం', 'బాలకృష్ణుడు', 'అజ్ఞాతవాసి' సినిమాల్లో నటించారు.



## దీపికా పదుకొణే టాలీవుడ్ అలా కోల్పోయిందా?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణే 'కల్కి 2898' చిత్రంతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో పాన్ ఇండియా స్టార్ సరసన ప్రభాస్ సరసన నటిస్తుంది. డార్లింగ్ పక్కన దీపిక జోడీ చూడముచ్చటగా ఉంటుంది? అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎంతో మంది హీరోయిన్లు ఉన్నా దీపిక మాత్రమే సరితూగుతుందని దర్శకుడు నాగ్ అశ్విన్ ఆమెని ఎంపిక చేసాడు. ఆ జోడీని తెరపై చూడాలని తెలుగు ప్రేక్షకులు అంతే ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నారు. మరో రెండు నెలల్లో ఆ కోరిక తీరబో తుంది. మేలో సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో అందరి ఉత్సాహానికి తెరపడనుంది. ఆ రకంగా దీపిక ఎంట్రీ టాలీవుడ్ లో 2024 లో షురూ అవుతుందని తెలుస్తుంది. కానీ అమ్మడు తెలుగు పరిశ్రమకు ఇప్పుడు కాదు..ఎప్పుడో పరిచయం కావాల్సి ఉందన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ ఛాన్స్ తీసుకుంది జయంత్ సి. పరాన్జీ. అవును ఆయన దర్శకత్వంలో రణదీప్..మృదుల జంటగా 'లవ్ 4 ఎవర్' అనే ఓ సినిమా తెరకెక్కింది. అందులో ఓ ప్రత్యేక గీతంలో దీపికా పదుకొణే నటించారుట. కానీ ఆ సినిమా అనివార్య కారణాలతో రిలీజ్ ఆగిపోయింది. దీంతో దీపిక టాలీవుడ్ ఎంట్రీకి అప్పుడు అలా బ్రేక్ పడింది. లేదంటే? అమ్మడు కొన్నేళ్ల క్రితమే టాలీవుడ్ లో లాంచ్ అయ్యేదే. అయితే ఇప్పుడు ఆ సినిమా రిలీజ్ కాకపోవడం దీపికకు కలిసొచ్చిన అంశమే. అప్పటికి దీపికా పదుకొణే బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ కాదు. సినిమా అవకాశాల కోసం ప్రయత్నించడమో.. లేదంటే కొన్ని సినిమాలు చేసినా సరైన గుర్తింపు రాని సమయం కావచ్చు. కానీ ఇప్పుడు దీపిక పదుకొణే అంటే అంతర్జాతీయ స్థాయిలో పేరు సంపాదించిన నటి. ఇప్పుడదే హోదాలో టాలీవుడ్ లో లాంచ్ అవుతుంది. కల్కిలో అవకాశం రావడానికి కారణం కూడా ఆమె స్టార్ డమ్. లేదంటే ఈ ఛాన్స్ మరో హీరోయిన్ తీసుకునేది. అందులో ఎలాంటి డౌట్ లేదు. అదీ లెక్క. 'కల్కి' హిట్ అయితే దీపిక పాన్ ఇండియా రేంజ్ అంతకంతకు రెట్టింపు అవుతుంది? అన్నది అంతే వాస్తవం.






## తెరపైకి ఆ లెజెండరీ నటి జీవితం!

వెండి తెర అనార్కలి అందం..అభినయంతో మంత్రముగ్ధుల్ని చేసిన బాలీవుడ్ లెజెండరీ నటి మధుబాల. 'ప్యార్ కియా తో డర్నా క్యా.. జబ్ ప్యార్ కియా తో డర్నా క్యా.. అంటూ ప్రేక్షకుల్ని ఉర్రుతలూ గించిన ఓ గొప్ప నటి. మొఘల్ ఎ అజం చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు దక్కించుకున్నారు. అప్పట్లో ఆమె ఫ్యాన్ ఫాలోయింగ్ ఓ రేంజ్ లో ఉండేది. దాదాపు



రెండు దశాబ్దాల సినీ ప్రయాణంలో 60 చిత్రాలకు పైగా చేసారు. ఎన్నో హిందీ చిత్రాల్లో నటించిన తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నారు. అప్పటితరం హీరోయిన్లలో ఆమె నెంబర్ వన్ గా కొనసాగారు. అయితే అతి చిన్న వయసులోనే కన్నుమూ సారు. 1933లో జన్మించిన మధుబాల 36 ఏళ్ల వయసులోనే తుదిశ్వాస విడిచారు. తాజాగా ఇంత కాలానికి ఆమె జీవితాన్ని వెండి తెరకు ఎక్కించే ప్రయత్నాలు మొదలయ్యాయి. మధుబాల జీవిత విశేషాల ఆధా రంగా జస్మీత్ కె. రీన్ ఓ చిత్రాన్ని తెరకెక్కించడానికి రెడీ అవుతున్నారు. ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ నిర్మాణ సంస్థ నిర్మించడానికి ముందుకొచ్చింది. నిర్మాణంలో మధుబాల సోదరి మధుర్ బ్రిజ్ భూషణ్ కూడా భాగమవుతున్నారు. జస్మీత్ ఇంతకు ముందు అలియాభట్...షాఫాలీ షాతో డార్లింగ్స్ అనే చిత్రాన్ని తెరకెక్కించి సక్సెస్ అందుకున్నారు లెజెండరీ నటి మధుబాల గౌరవార్థం ఆమె జీవితకథను సినిమాగా చేయబోతున్నాం. బాలీవుడ్ ఇండస్ట్రీలోని అత్యంత దిగ్గజ తార కథను వెండితెరపై చూసేందుకు రెడీగా ఉండండి.. ఆమె జీవితం గురించి ఉన్న అపోహలను ఈ సినిమా తొలగిస్తుంది. సినిమాకు కొంత స్వేచ్ఛ తీసుకున్నప్పటికీ నిజాయితీగానే రూపొందిస్తాం అని మధుర్ అన్నారు. అయితే మధుబాల పాత్రలో ఎవరు నటిస్తారు? అన్నది ఆసక్తికరం. ఆ పాత్ర ఎవరు పోషిస్తున్నారు అన్నది మేకర్స్ రివీల్ చేయలేదు. ఆ పాత్ర ఎవరు పోషించినా? ప్రత్యేకమైన గుర్తింపు దక్కుతుంది. అయితే మధుబాల పాత్రకు అంతే అందమైన నటి అవసరం. ఆమె అందాన్ని మ్యాచ్ చేసేలా...నేటి జనరేషన్ లో అంతటి ఛరిష్మా ఉన్న హీరోయిన్ అవసరం. మరి ఆ ఛాన్స్ బాలీవుడ్ లో ఏ నటి అందుకుంటుందో చూడాలి.

## గుండెల్లో కత్తి దించకలా ఓ అందమైన పిల్లా!

చేప పిల్ల నీళ్లలోంచి ఆత్రంగా ఎగురుతూ గట్టున పడింది. ఆపై తిరిగి నీళ్లలోకి గెంతేందుకు చాలా ప్రయాసలు పడింది. వయసొచ్చిన అమ్మాయి.. గట్టున పడిన చేప పిల్ల ఒకటేనని అంటాడు ఓ ప్రముఖ కవి. ఏదైతేనేం.. ఇక్కడ ఇంచుమించు అలాంటి సన్నివేశంలోనే కనిపిస్తోంది స్టార్ డాటర్ సారా అలీఖాన్. తనదైన అందం యవ్వనంతో కట్టి పడేస్తున్న సారా అలీఖాన్ కి దేశవ్యాప్తంగా ఫాలోయింగ్ ఏర్పడింది. ఈ బ్యూటీ తాను నటించిన ప్రతి సినిమాలో ఏదో ఒక వైవిధ్యం కోసం పాకులాడుతోంది. తనలోని పరిణతిన బయటపెడుతోంది. ఇప్పుడు మర్డర్ ముబారక్ ప్రమోషన్స్ కోసం చాలా క్రియేటివిటీని ప్రదర్శిస్తోంది. సాంప్రదాయ రెడ్ కార్పెట్‌లు ఇంటర్వ్యూలను పక్కనపెట్టి సారా స్టన్నింగ్ ఫోటోషూట్లతో సినిమా థీమ్ ని ఎలివేట్ చేస్తోంది. తాజాగా బ్లాక్ ఫ్లోరల్ గౌను ధరించి స్టన్నింగ్ ఫోజ్ లతో కట్టి పడేసింది. ఖరీదైన సోఫాలో తనను చూడగానే ఆక్వేరియంలో ఈదుతున్న అందమైన చేపపిల్లలా కనిపించింది. సారా రకరకాల భంగిమల్లో కెమెరాకు ఫోజులిచ్చింది. క్లబ్ యు టు డెత్ అనే పుస్తకాన్ని చదువుతూ కనిపించింది. ఇది సినిమా డార్క్ థీమ్‌ను ఫన్ వేలో సూచిస్తుంది. మరొక ఫోటోలో తన శరీరానికి కత్తిని గుండెలపైకి ఆన్చి కనిపించింది. సినిమా టైటిల్ కి తగ్గట్టే మర్డర్ అయిపోతావ్! అన్నట్టుగా ఉంది ఈ ఫోజ్. గుండెల్లో కత్తి దించకలా ఓ అందమైన పిల్లా! అంటూ ఇప్పుడు ఈ ఫోటోగ్రాఫ్స్ కి నెటిజనులు కామెంట్లు రువ్వుతున్నారు. మర్డర్ ముబారక్.. టైటిల్ కి తగ్గట్టే ఉత్కంఠభరితమైన హత్యల వెనక మిస్టరీ ఏమిటన్నది తెరపైనే చూడాలని మేకర్స్ చెబుతున్నారు. హోమీ అదజానీ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. సారా పాత్ర ఇందులో హంతకురాలా కాదా? అన్నది చూడాలి. నేడు విడుదలైన ఈ చిత్రంపై మిశ్రమ సమీక్షలు వచ్చాయి.



## శ్రీకర్ సీడ్స్ఎస్ ఎస్ విలాస్ మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి మార్చి 16.

శ్రీకర్ సీడ్స్ వారి మొక్కజొన్న ఎస్ ఎస్ విలాస్ పంట క్షేత్ర ప్రదర్శన శనివారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. గ్రామానికి చెందిన గడ్డమీది భాస్కర్ తన భూమిలో వేసిన పంటను చూసి ఆనందం



వ్యక్తం చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వందలాదిమంది శ్రీకర్ సీడ్స్ ఏరియా మేనేజర్ భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులతో మాట్లాడుతూ ఎస్ ఎస్ విలాస్ హైబ్రిడ్ రకం ఎటువంటి పరిస్థితులలోనైన చీడపీడలను, వైరస్ ను తట్టుకొని ఎకరాకు 42 నుండి 45 క్వింటాల్ దిగుబడి వస్తుందని, ఈ రకం సీడ్స్ పొడవైన లావైన కండెలు కలిగి చివరి వరకు గింజలు కలిగి ఉంటుందని, వేర్లు బాగా భూమిలోకి తెచ్చుకొని పోయి మొక్కజొన్న చేను గాలి వానలకు పడిపోకుండా దృఢంగా ఉంటుందని, ప్రదర్శనకు వచ్చిన రైతులకు తెలిపారు. రైతులు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం యాసంగి సీజన్ లో ఎక్కువ మొత్తం విస్తీర్ణంలో పంట సాగు చేస్తామని, ఈ రకం సీడ్ మొక్కజొన్నలు ఎక్కువ మొత్తంలో పంపిణీ చేయాలని ఏరియా మేనేజర్ కి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఏరియా మేనేజర్ తో పాటు డిస్ట్రిబ్యూటర్ శ్రీ యాదాద్రి ట్రేడర్స్ ఎల్లేష్, స్వామి మరియు కంపెనీ సిబ్బంది మహేందర్ శ్రీనివాస్ చంద్రశేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంగిస్తున్న జిల్లా విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

### -బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షులు: కానుగుల రమణాకర్

**గజ్వేల్:16 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )**

గజ్వేల్ పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు కానుగుల రమనకర్ మాట్లాడుతూ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకుల అండదండలతో జిల్లా విద్యాధికారి



ప్రాధమిక విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి ఇష్టారీతిన వ్యవహరిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది అని తెలిపారు. జిల్లాలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులను ప్రభుత్వ కార్యక్రమాలకు మరియు వివిధ ప్రైవేట్ పనులకు వాడుతూ ప్రాథమిక విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాల్సిన జిల్లా విద్యాధికారే, విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘున చేయడమేమిటని ప్రశ్నించారు. ఇదే అదునుగా భావించిన వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు స్థానికంగా పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన వదిలిపెట్టి ప్రభుత్వ కార్యక్రమాలకు తిరగడం ఏమిటని ప్రశ్నించారు. సదరు ఉపాధ్యాయ సంఘాల నాయకులపై చర్యలు తీసుకోవాల్సిన జిల్లా విద్యాధికారే నిమ్మకునిరెత్తినట్టు ప్రవర్తిస్తే రాష్ట్ర ఉన్నతాధికారులను పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అయినప్పటికీ మార్పులేకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు.

## నారాయణఖేడ్ బీజేపీ మీటింగ్ కు తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు

ఎల్లారెడ్డి మార్చ్ 16 ప్రజా కలం ప్రతినిధి : జహీరాబాద్ లోక్ సభ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా నారాయణఖేడ్ పట్టణంలో శనివారం






నిర్వహించిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎల్లారెడ్డి పట్టణం నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెల్లారు. జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కామారెడ్డి ఎమ్మెల్యే, బీజేఎల్పి ఉపనేత కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి బిజెపి కంటెస్టెంట్ క్యాండిడేట్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి కూడా పాల్గొన్నారు. నారాయణఖేడ్ మీటింగ్ కు బయలుదేరి వెళ్లిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకులు బత్తిని దేవేందర్, మండల అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే, బీజేపీ పట్టణ అధ్యక్షులు సతీష్, ప్రధానకార్యదర్శి రాజేష్, బీజేపీ మండల నాయకులు ఎస్ ఎన్ రెడ్డి, సాయిరెడ్డి, సంగారెడ్డి, రాములు, దీప్లా నాయక్, మ్యాతారి సాయిలు,గణేష్, గజానంద్, బాలరాజు, సాయిలు, యువనాయకులు మహేందర్, గణేష్, ఆంజనేయులు, నరేష్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## లోక్ అదాలత్ లో 775 కేసులు పరిష్కారం

### - ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి హారిక

ఎల్లారెడ్డి మార్చ్ 16 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో వివిధ శాఖలకు చెందిన 775 కేసులను పరిష్కరించినట్లు న్యాయమూర్తి హారిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐపిసి 49, ఎంసీ 3, డివిసి 2, ఏడీఎం 23, పిఎల్సి 4, ఎక్సైజ్ 28 కేసులతో పాటు 652 పిటి, ఇతర కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. అలాగే జరిమానాల ద్వారా మొత్తం రూపాయలు 3,44,230 వసూలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, ఎస్ఐ మహేష్, ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్, పోలీసు కానిస్టేబుళ్లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## కష్టపడి పనిచేసే వారికోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయి..

### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ మార్చి 16
ప్రజా కలం ప్రతినిధి

కష్టపడి పనిచేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో టీ.ఎం.ఐ ఫౌండేషన్ సహకారం హనుమకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిరుద్యోగ యువతకై నిర్వహించిన మెగా జాబ్‌మేళాను వరంగల్ పోలీస్ కమిషనర్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. శనివారం ఉదయం పది గంటల నుండి ప్రారంభమైన ఈ మెగా జాబ్‌మేళాకు ముందుగా అన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న యువత పెద్ద సంఖ్యలో ఈ మేళాకు తరలిరాగా ఇరువైకి పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్‌లు వచ్చిన యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించిన అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు. ఈ మెగా జాబ్‌మేళాలో మొత్తం మంది యువత వివిధ కంపెనీలు నియామక పత్రాలను అందజేసారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జాబ్ మేళాకు తరలివచ్చిన యువతను ఉద్యేశిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుంది. అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విద్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని. యువతకు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగిపోవాలని, ప్రపంచంలో ఎంతో మంది మేధావులు, వ్యాపారస్తులు వారికి లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారి అనుకున్న లక్ష్యాలను చేరుకున్నారు. ఇలాంటి వ్యక్తులను అదర్శంగా తీసుకోని యువత ముందుకు సాగిపోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం ఈ జాబ్‌మేళాలో పాల్గొన్న యువతకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమ%శీ%లో సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి, టీ.ఎం.ఐ ఫౌండేషన్ చైర్మన్ మురళీధరన్, ఏసిపిలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, ఇన్స్‌స్పెక్టర్లు సతీష్,సంజీవ్,సత్యనారయణ రెడ్డి, షూకూర్, కె.డి.సి ప్రిన్స్‌పాల్ రాజీరెడ్డి, టీ.ఎం.ఐ ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణతో పాటు వివిధ కంపెనీ చెందిన హెచ్.ఆర్, యువత పాల్గోన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై 'భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు'

- ఎల్లారెడ్డిలో ధర్నా నిర్వహించి, మోదీ దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ నేతలు
- బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎదుగుదల చూసి మోడీ భయపడుతున్నారు
- మోడీ తాటకు చప్పుళ్లకు భయపడేది లేదు
- బిజెపి బీఆర్ఎస్ పై రాజకీయ కక్షకు ఒడిగడుతుంది
- ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలి
- ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్









ఎల్లారెడ్డి మార్చ్ 16 ప్రజా కలం ప్రతినిధి : మాజీ సీఎం కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ, భారత్ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ను ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అక్రమంగా అరెస్టు చేయడంతో భారాస శ్రేణులు భగ్గుమన్నాయి. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శనివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట గల తెలంగాణ తల్లి ప్రాంగణంలో ధర్నా నిర్వహించి, ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు మోడీ డౌన్.. డౌన్..ఈడి డౌన్.. డౌన్... సిఎం జూటా.. పీఎం జూటా... ధోనో మిల్ కే దేశ్ కు లూటా... జై తెలంగాణ... ఎమ్మెల్సీ కవితక్కను వెంటనే విడుదల చేయాలి... అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్ మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ అక్రమంగా అరెస్టు చేయడం విచారకరమన్నారు. కేంద్రంలోని అధికార బిజెపి బీఆర్ఎస్ పై రాజకీయ కక్ష కు ఒడిగట్టిందని విమర్శించారు.

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అక్రమ అరెస్టులకు దిగడం అప్రజాస్వామికమన్నారు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు సెర్చ్ వారెంట్ పేరిట ఎమ్మెల్సీ కవిత ఇంటికి వచ్చి, తూతూ మంత్రంగా సోదాలు నిర్వహించి వారు నిర్ణయించుకున్న ముందస్తు ప్రణాళిక ప్రకారమే ఆమెను అరెస్టు చేశారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబాన్ని, బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా అణిచివేయాలనే దృక్పథంతోనే బిజెపి అక్రమ అరెస్టులకు దిగుతోందని ఆయన విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ ను చూసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోడీ భయపడుతున్నారని అన్నారు. అయినా బిజెపి చర్యలకు భయపడే వారు ఎవరూ లేరన్నారు. ఈ వ్యవహారాన్ని అంతా తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి వారు తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఇక రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. 100 రోజుల్లో అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినా ఇప్పటివరకు మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం తప్ప మిగతా హామీలు ఏవి కూడా నెరవేరలేదన్నారు. ఇటు రాష్ట్రంలోని కాంగ్రెస్, అటు దేశంలోని బిజెపి ప్రజలను మోసం చేస్తూ కాలాన్ని వెల్లదీస్తున్నాయన్నారు. ప్రధాని మోడీ యువకులను మతం పేరుతో రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేయడం తప్ప బిజెపి ప్రభుత్వం అభివృద్ధి ఏమాత్రం చేయలేదని ఆయన విమర్శించారు. అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో తమ ఆందోళన కార్యక్రమాలు, ఉద్యమాలను ఉధృతం చేసి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, జడ్పిటిసి ఉషా గౌడ్, కౌన్సిలర్లు, ఎల్లారెడ్డి, వెల్లుట్ల సొసైటీల చైర్మన్లు ఏగుల నర్సింలు, పటేల్ సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు జలంధర్ రెడ్డి, ఆదిమూలం సతీష్ కుమార్, నియోజకవర్గంలోని అన్ని మండలాల, గ్రామాల పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాటరాయళ్ల అరెస్ట్....

### - రూ.5940 నగదు, 5 బైకులు, 5 సెల్ఫోన్ల స్వాధీనం - ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్

ఎల్లారెడ్డి మార్చ్ 16 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణ శివారులో పేకాట (మూడు ముక్కల ఆట) ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను శనివారం సాయంత్రం అరెస్టు చేసినట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేకాట ఆడుతున్న వారి నుండి 5940 రూపాయల నగదు, 5 బైకులు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఆయన అన్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎవరైనా సరే అక్రమంగా పేకాట, మూడు ముక్కలాట ఆడితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై విజయ, పోలీస్ కానిస్టేబుళ్లు ప్రేమ్ సింగ్, సిద్ధూ, హెూంగార్డ్ పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించండి ప్రజల ప్రాణాలను కాపాడండి: సిపిఐ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

CPI ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చౌరస్తా నుండి ఇందిరా గాంధీ విగ్రహం వరకు రోడ్లు వెడల్పు చేయాలని బస్ డిపోను హెచ్ఎంటి ఖాళీ స్థలంలో ఏర్పాటు చేయాలని కోరుతూ జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ లో రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాములు హరినాథ్రావు, శ్రీనివాస్




మాట్లాడుతూ...చాకలి ఐలమ్మ చౌరస్తా ఇందిరా గాంధీ విగ్రహము దగ్గర నుండి జగద్గిరిగుట్ట ఏరియాలో పూర్తిగా ట్రాఫిక్ సమస్య ఏర్పడిందని, ట్రాఫిక్ సమస్య తీరాలంటే ఇరువైపున రోడ్డు అక్రమాలను తొలగించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని పాలు మార్లు మున్సిపల్ అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోకపోవడం సిగ్గుచేటు విమర్శించారు. జగద్గిరిగుట్టలో ఇప్పుడు కొనసాగుతున్న ప్రజాప్రతినిధులు అక్రమణదారులకు అండగా ఉంటూ ట్రాఫిక్ సమస్యను జటిలం చేస్తున్నారని ట్రాఫిక్కు రాకపోకలకు పాదాచారులకు తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ సిపిఐ చేస్తున్న పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ట్రాఫిక్ సమస్య తీరాలంటే అక్రమాలను తొలగించక తప్పదని తొలగించని వేడల్లా ఈ ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుందని రాబోయే రోజుల్లో పాదాచార్యులు వెళ్లలేని పరిస్థితి ఎదురవుతుందని హెచ్చరించారు. ఈసమస్య పరిష్కారం అయ్యేంతవరకు మాపోరాటం ఆగదని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఇమామ్ భాయ్, ఆశప్ప, పాపిరెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కవిత అరెస్టును నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

### భూదాన్ పోచంపల్లిలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న భారాస నాయకులు

**భూదాన్ పోచంపల్లి: (ప్రజా కలం)**

లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని నిరసిస్తూ



భారాస నాయకులు పట్టణ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రం కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, పాటి సుధాకర్ రెడ్డి, పురపాలిక వైస్ చైర్మన్ భాత్క లింగస్వామి, కందాడి భూపాల్ రెడ్డి, రావుల శేఖర్ రెడ్డి, సామ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.




## కన్నుల పండుగగా తిరుకళ్యాణ మహోత్సవం

### కల్యాణోత్సవంలో పాల్గొన్న టీవీ యాంకర్ సుమ కనకాల

**భూదాన్ పోచంపల్లి: (ప్రజా కలం)**

మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏక విశాంతి వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో హెూమం, బలిహరణం, శ్రీ సూక్త హవనం, పూర్ణాహుతి పూజా కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ వైభవోపేతంగ జరిగాయి. టీవీ యాంకర్ సుమ కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో భారాస రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు కోట పుష్పలత, మల్లారెడ్డి పాల్గొన్నారు.



# భూ వివాదంలో అత్తపై కోడలు దాడి

## - తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ అత్త మృతి
## - కేసు నమోదు చేసుకున్న పోలీసులు

**వలిగొండ మార్చి 17 ప్రజాకలం:**

భూవివాదంలో అత్తపై కోడలు దాడి చేసిన ఘటనలో తీవ్రంగా గాయపడిన అత్త చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని ఎం తుర్కపల్లి



గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామానికి చెందిన బద్దం యాదమ్మ (70) తన పెద్ద కోడలు స్వరూప మంగళవారం భూమి విషయంలో గొడవకు దిగి బలమైన కర్రతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తీవ్రగాయాలతో ఉన్న బద్దం యాదమ్మను అదే రోజు చికిత్స నిమిత్తం మోత్కూర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు మృతురాలు చిన్న కుమారుడు బద్దం మల్లారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై మహేందర్ లాల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా, కలెక్టరేట్, మార్చి 16 (ప్రజా కలం ): ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం నాడు సాయంత్రం 3.00 గంటలకు భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో ఆయన వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశమైనారు.

భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, 24, 48,72 గంటలలో నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేటు స్థలాలలో పోస్టర్లు,బ్యానర్లు, ఫ్లెక్సీలు, అడ్వర్టయిజ్మెంట్స్, కటౌట్స్ తొలగించాలని ఆదేశించారు.

1950 ద్వారా, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని, అలాగే సి విజిల్ యాప్ ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఎం.సి.సి. టీములు క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియ, నోడల్ అధికారులు, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి ,కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

**పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు: కలెక్టర్ గౌతమ్**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేయడం జరిగిందని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం



ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

# ఎమ్మెల్యే సహకారం తో అభివృద్ధి

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండలం తిరుమలాపూర్ గ్రామంలో శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న సహకారంతో ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి మంజూరైనా సీసీ రోడ్డు



పనులను నల్ల పోచమ్మ గుడి వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వంగ నారం రెడ్డి, మాజీ సర్పంచ్ ఐనలా చైతన్య మహేంద్దరరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సముద్రల వెంకటేష్, మాజీ వార్డ్ మెంబెర్, బోయిని కొండల్, మాజీ వార్డ్ మెంబర్ మాధాపురం శంకరయ్య, చాడ కరుణాకర్ రెడ్డి, వంగ రవీందర్ రెడ్డి, ఐనలా భాస్కర్ రెడ్డి,జల్తారు లక్ష్మణ్, వంగ కర్ణాకర్ రెడ్డి, కుకుటపు దక్షణమూర్తి, నిశాంత్, నల్ల కిష్టయ్య, చెన్నకిష్టయ్య, భూషి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టేషనరీ పంపిణీ

## -ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ సీఈవో మల్క యశస్వి



శామీర్ పేట, మార్చి 16 (ప్రజా కలం ): మనకు సమాజం ఎంతో ఇచ్చిందని... మనం కూడా ఎంతో కొంత తిరిగివ్వాలని ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ సీఈవో మల్క యశస్వి సూచించారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, పల్లవి స్కూల్స్ సహకారంతో పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ, ఇతర వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన తండ్రి మల్కా కొమరయ్య స్ఫూర్తితోనే ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు.

రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. విద్యార్థి దశ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో కీలకం అని, ఇప్పుడే ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకొని, అందుకు కృషి చేయాలని విద్యార్థులకు కావొద్దన్నారు. అనంతరం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా రావాలనిఅన్నారు.

ఇందులో భాగంగానే విద్యార్థులకు పంపిణీ చేసినటువంటి పరీక్ష ప్యాడ్ల పైన మోదీ చిత్రం పెట్టామని అన్నారు.

# ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా మెగావత్ సంతోష్

ఎల్లారెడ్డి మార్చి 16 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడిగా మెగావత్ సంతోష్ ను నియమించినట్లు నియోజకవర్గ యూత్



కాంగ్రెస్ అధ్యక్షుడు సంపత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనకు నియమక పత్రాలు అందజేశామన్నారు. అలాగే ఎల్లారెడ్డి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహ్మద్ ఆజార్ ఖాద్రి, ఎల్లారెడ్డి అసెంబ్లీ యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సభావత్ సురేష్ నాయక్ , మండల యూత్ ఉపాధ్యక్షులుగా కిరణ్ లను నియమించినట్లు ఆయన తెలిపారు. అనంతరం సంతోష్ తో పాటు నూతనంగా నియమితులైన అజార్ ఖాద్రి, సురేష్ నాయక్, కిరణ్ లు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలను, యువకులను సమీకరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించి సహకరించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, వెంకట్, నగేష్, మహిపాల్, పరుశురాం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత అరెస్ట్ అప్రజాస్వామికం

తుర్కపల్లి(ప్రజాకలం)

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టును చేయడం అప్రజాస్వామికమని ప్రతి ఒక్కరూ దీన్ని ఖండించాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ , జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్



బిక్కు నాయక్ లు అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాగర్ల పరమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నాంసాని సత్యనారాయణ, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, నాయకులు బద్దు నాయక్ ,గుగులోతు భాస్కర్ నాయక్ ,లచ్చి రామ్ నాయక్, బానోతు భాస్కర్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనైతికంగా, అప్రజాస్వామ్యికంగా ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ సిగ్గుచేటు:కార్పొరేటర్లు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

ఎమ్మెల్సీ కవితక్క అరెస్టను నిరసిస్తూ షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ వద్ద బిఆర్ఎస్ శ్రేణుల నిరసన వ్యక్తం చేశారు. అప్రజాస్వామ్యిక పద్ధతుల్లో, అనైతికంగా దర్యాప్తు సంస్థలను కీలుబొమ్మలుగా చేసుకొని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కక్ష సాధింపు చర్యలను, ఎమ్మెల్సీ కవితక్క అరెస్టును నిరసిస్తూ సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు పిలుపు మేరకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద సూచనల మేరకు షాపూర్ నగర్ లోని ఉషోదయ టవర్స్ వద్ద నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి మోడీ, దర్యాప్తు సంస్థ ఈడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



ఈసందర్భంగా మంత్రి సత్యనారాయణ రావుల శేషగిరి జగన్ లు మాట్లాడుతూ...రెండు జాతీయ పార్టీలు కుట్రలు, కుతంత్రాలు చేస్తూ దేశ ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రాంతీయ పార్టీలను కూకటి వేళ్ళతో పెకిలించి ఆపార్టీలను లేకుండా చేయాలనే కుటిల ఆలోచనతో కేంద్ర దర్యాప్తు సంస్థలను కీలుబొమ్మలుగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం ఎమ్మెల్సీ కవితను అనైతికంగా అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్ గా తయారుచేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దేశ ప్రజలు "దేశ్ కి నేత కెసిఆర్" అనడం రెండు జాతీయ పార్టీలకు నచ్చడం లేదన్నారు. కెసిఆర్ ని ఇబ్బందులను గురిచేసి బిఆర్ఎస్ పార్టీ లేకుండా చేయడానికే శాసన మండలి సభ్యురాలు అయిన ఎమ్మెల్సీ కవితని ఒక తీవ్రవాదిగా, ఉగ్రవాదిగా, దేశద్రోహిగా అరెస్టు చేసి రాత్రికి రాత్రి ఢిల్లీకి తరలించి కెసిఆర్ ని ఇబ్బందుల గురి చేయాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ కుటుంబానికి దేశ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు కొండంత అండగా ఉంటామని ఇటువంటి కక్ష సాధింపు చర్యలకు బిఆర్ఎస్ పార్టీ భయపడే ప్రసక్తే లేదని, ప్రధాని మోడీ కక్ష సాధింపు చర్యలను దేశ ప్రజలు గమనిస్తున్నారని వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో దొంగ నాటకాలు ఆడుతున్న రెండు జాతీయ పార్టీలకు దేశ ప్రజలు సరైన బుద్ధి చెబుతారన్నారు. ఇప్పటికైనా రెండు జాతీయ పార్టీలు దొంగ నాటకాలను కట్టిపెట్టి ఎమ్మెల్సీ కవితక్కను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈడి వంటి దర్యాప్తు సంస్థలను కీలుబొమ్మలుగా మార్చుకొని ప్రధాని మోడీ అవలంబిస్తున్న నిరంకుశ పాలనను నిరసిస్తూ కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ మహిళా నాయకురాలు ప్రధాని మోడీ చిత్రపటానికి చెప్పుల దండ వేశారు. అనంతరం నిరసన తెలియజేస్తున్న బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి జీడిమెట్ల ఠాణాకు తరలించారు. ఈకార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# ఈ నెల 23 వరకు పోలీసుల కస్టడీకి ప్రణీత్‌రావు

హైదరాబాద్: స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావును పోలీసు కస్టడీకి నాంపల్లి కోర్టు అప్పగించింది. ఈనెల 17 నుంచి 23 వరకు ఏడు రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. ఈ కేసులో ఇప్పటికే హైదరాబాద్ పోలీసులు ఈ నెల 13న న్యాయస్థానానికి సమర్పించిన రిమాండు నివేదికలో పలు కీలక విషయాలు పేర్కొన్నారు. తనకు అప్పగించిన పనినే కాకుండా ప్రణీత్‌రావు ఇతరుల ప్రొఫైళ్లను రహస్యంగా తయారు చేశారు. అత్యంత గోప్యంగా ఉంచాల్సిన నిఘా సమాచారాన్ని తన పెన్‌డ్రైవుల్లో నిక్షిప్తం చేసుకున్నారు. ఈ అక్రమాలు బహిర్గతం కాకుండా ఏకంగా 42 హార్డ్‌డిస్కులను ధ్వంసం చేశారు. ఈ పనిలో అతడికి మరికొందరు సహకరించినట్లు గుర్తించారు.

# క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

తుర్కపల్లి(ప్రజాకలం)

గొంగిడి మహేందర్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో శని వారం తుర్కపల్లి మండల కేంద్రం లో నిర్వహించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రాష్ట్ర స్థాయి గ్రేస్ బాలు క్రికెట్ కప్ ఫైనల్ లో గజ్వేల్ లేవన్ స్టార్ట్ విజయం సాధించింది. రన్నర్ అప్ గా శ్రీనివాస్ పూర్ గెలవడం జరిగింది.మొదటి బహుమతి కి ఒక్క లక్ష రూపాయలు నగదు తో పాటు, ట్రోపిని ఇవ్వడం జరిగింది. రెండవ బహుమతి కి 50వేలు నగదు తో ట్రోపిని అందచేయడం జరిగింది. మ్యాన్ అప్ ది సిరీస్ రాజు, మ్యాన్ అప్ ది మ్యాచ్ సురేష్, బెస్ట్ బోలర్ రమేష్ దకించుకున్నారు. గెలుపు పొందిన వారికి గొంగిడి మహేందర్ రెడ్డి సహకారం తో మహేందర్ రెడ్డి యువసేన అధ్యక్షులు తుర్కపల్లి మాజీ ఎంపీటీసీ తలారి శ్రీనివాస్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు భూక్యా రవీందర్ నాయక్ విజేతలకు అందజేశారు ఈ కార్యక్రమం లో ఆర్గానేజర్స్ బాబు, మల్లేష్, జహంగీర్, రవి, వినోద్, నవీన్, గణేష్, ఎర్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం

## 6 గ్యారెంటీల అమలు పూర్తి అయినందున హర్షం.

**సంస్థాన్ నారాయణపురం. మార్చి 16 ప్రజా కలం.**



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరిచిన 6 గ్యారంటీలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకాన్ని స్థానిక చౌరస్తాలో నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి అక్బర్ అలీ, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్ర రెడ్డి, సత్తుపల్లి యాదయ్య, మినుగు గోపాల్, అంతటి స్వామి గౌడ్, ఏపూరి శివయ్య, మాజీ వార్డు మెంబర్ చిలివేరు కృష్ణ,అబ్బనాగోని వంశీ, శివ, నాగదేవతలు తదితరులు పాల్గొన్నారు

# రాగిడి లక్ష్మారెడ్డి ని ఎంపీగా గెలిపించండి: శంభీపూర్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

బీఆర్ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి ని ఎంపీగా గెలిపించాలని ఎమ్మెల్సీ, మేడ్చల్



జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి శనివారం శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ, లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com